

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 20, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




16లో.. జిల్లా సివిల్ జడ్జి తిరుపతి

# నిర్లక్ష్యానికి చిరునామా జనగామ మాతాశిశు ఆరోగ్య కేంద్రం..!

**వైద్య పరీక్షలకు శాంపిల్స్ తీసుకుని నరకం చూపిస్తున్నారు**

**ఈ ఆసుపత్రి నిర్వహణపై సర్వత్రా విమర్శలు**



2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో ఓపీలో ట్రీట్‌మెంట్‌కోసం వెళ్లుతున్నారా...? ఐతే మీకూ సమయం పడుతుంది... ఆస్పత్రిలో ఓపీ చికిత్సకోసం వెళ్లినవారి అవస్తలు అన్నీ ఇన్నీ కావు... ఆస్పత్రిలో చికిత్సకోసం వెళ్లే రోగుల పరిస్థితి ఎలా ఉన్నాకూడా వారికి వైద్యులు టెస్టులు రాస్తేమాత్రం వారికి పరీక్షే... తిరిగి వారు వైద్యుడిని కలవాలంటే సిబ్బంది నిర్లక్ష్య ధోరణివల్ల రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఆస్పత్రిలో నెలకొంది. ఓపీలో ట్రీట్‌మెంట్‌కోసం వెళ్లిన వారు మొదట వైద్యుడిని సంప్రదించగా వారికి ఎమైనా టెస్టులు రాసారంటే ఇకవారికి చుక్కలే.. మొదటిరోజు వైద్యుడిని కలిస్తే రెండవ రోజు టెస్టుల షాంపిల్‌సేకరణ చేస్తారు. మూడవ రోజు మీ మొబైల్‌కి రిపోర్టులు పంపిస్తామంటారు కానీ పంపరు. మరల తిరిగి మరొకసారి ఆస్పత్రికి వెళ్లాల్సిన దుస్థితి. అప్పుడుకూడా వెళ్లి టెస్టుల రిపోర్టుల గురించి అడిగితే సమయం పడుతుందని వాయిదాలు వేస్తుంటారని పలువురు ఆరోపిస్తున్నారు. టెస్టుల అనంతరం రిపోర్టులు వచ్చేసరికి మూడురోజులపైనే పడుతుండడంతో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం మేరకు మళ్లీ తిరిగి వైద్యుడి వద్దకు వెళ్లి మందులు రాయించుకొని వెళ్లాలంటే రోజులతరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంటుందని పేషెంట్ల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



# అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**భూసమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి**

**ఎస్సీ, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్, ఎస్పీల పనితీరు భేష్ అని చైర్మన్ కితాబు**



2లో..

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్ పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికినారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధ్యక్షతన ఎస్పీ శబరీష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్ అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ ...

# తడిచెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం



9లో..

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి**

**ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్పో ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

తడిచెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ వెంకటేశ్వర గార్డెన్‌లో బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన బల్స్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత స్టాళ్లను ప్రారంభించారు.

# నిర్లక్ష్యానికి చిరునామా జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రం..!




మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు వైద్యచికిత్సలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తరుచూ హెచ్చరిస్తున్నా కూడా ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం మూలానా ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సకోసం వచ్చే పేషెంట్లు వారి నిర్లక్ష్యం మూలానా రోజుల తరబడి వేచి ఉండలేక చూసీ చూసీ ప్రైవేటు ఆస్పత్రుల్లోకి వెళ్లి చికిత్స చేయించుకుంటున్న దాఖలాలు నెలకొంటున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం పనితీరుకు నిదర్శనంగా బచ్చన్నపేట మండలం నుంచి గంగరబోయిన సిరి అనే పేషెంట్ ఈనెల 14వ తేదీన ఓపీ చిట్టీ రాయించుకుని డాక్టర్‌ను సంప్రదించగా వైద్యుడు పలు టెస్ట్‌లను రాయడంతో ఆస్పత్రిలో సిబ్బంది 15వ తేదీన రక్తన మూనాలను సేకరించారని, టెస్టు రిపోర్టు మెసేజ్ మీ మొబైల్‌కు వస్తుందని చెప్పడం.. రోజూ వెళ్లి అడిగినా నాడు నేడు సమయం పడుతుందని వాయిదాలు వేస్తు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని, శనివారం నాడుకూడా టెస్టురిపోర్టులకోసం వెళ్లి అడిగితే సమయం పడుతుందని చెప్పడంతో విసిగిపోయిన పేషెంట్ కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో పనితీరు.. వారీ నిర్లక్ష్య ధోరణి ఎలా ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోకి వచ్చే పేషెంట్ల షాంపిల్‌సేకరణ, రిపోర్టులు త్వరితగతిన వచ్చే విధంగా చర్యలు తీసుకొని చికిత్స నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

**-రోజుల తరబడి వేచిచూడలేక ప్రైవేటు ఆస్పత్రులకు..: గంగరబోయిన మహేందర్ (బచ్చన్నపేట)**



దూరప్రాంతాల నుంచి చికిత్సకోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లితే రోజుల తరబడి ఆస్పత్రి చుట్టూ పేషెంట్లను తిప్పుతుండడంతోనే ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. టెస్టులు చేసి నాలుగురోజులు గడిచినా రిపోర్టు మెసేజ్ పంపించకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. తిరిగి వైద్యుడిని ఏరోజు సంప్రదించి మందులు రాయించుకొని పేషెంట్ వాడాలి. ప్రైవేటు ఆస్పత్రుల్లో గంటల వ్యవధిలోనే వచ్చే రిపోర్టులతోనే పేషెంట్లు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది.

# అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు







మొదటిపేజీ తరువాయి

కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండిగ్లోఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని ఛైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురిచేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకోంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్పీ శబరీష్ చక్కగా పనిచేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా ఛైర్మన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి. ఎం. సంపత్ రావు, ఆర్డిఓ కె.సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్ రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఓలు మానిటరింగ్ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బహిరంగ సభను జయప్రదం చేయండి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఈ నెల 21న కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న మహిళా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ నెల 21వ తేదీన సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పాత డిపో సెంటర్ నుంచి ర్యాలీ, 2 గంటలకు సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో ఐద్వా జాతీయ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అదే విధంగా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, జాతీయ అధ్యక్షురాలు పీకే, మిడియం బాబురావు, పుణ్యవతి, సుదా సుందర్ రామన్ తదితరులు పాల్గొంటారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.జ్యోతి, ఇందిరా, లక్ష్మిలు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పోలీసులు తప్పుడు ప్రచారాన్ని ఖండించండి

**-దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత**

**చర్ల, ప్రభాతవార్త :**

మావోయిస్టు మహిళ అగ్రనేత సుజాతను అదుపులోకి తీసుకున్నామంటూ పాలకవర్గాలు చేస్తున్న బూటకపు ప్రచారాన్ని ఖండించాలని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న సామూహిత హత్యలను, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని, ఛత్తీస్‌ఘడ్ దండకారణ్య దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్కటై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నాయకత్వంలో 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రెండేళ్లలో మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించారని అన్నారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న వారిపై పలు రకాల ఒత్తిళ్ళు తెస్తున్నారని అన్నారు. పార్టీపై అబద్ధాలు, దుష్ప్రచారం చేస్తూ ప్రజలపై మానసిక దాడులు ఆందోళనలను సృష్టించడానికి కామ్రేడ్ సుజాత అరెస్టు అయినట్లు బూటకపు ప్రచారం చేస్తున్నారని ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని సుజాత అరెస్టు ప్రభుత్వాలు పన్నిన కుట్రలో భాగమన్నారు. పార్టీపై ప్రభుత్వాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కై కార్పొరేట్‌ల ప్రయోజనం కోసం కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ కార్పొరేట్ల కోసమే పనిచేస్తూ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి పార్టీ నిర్మూలనకు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి నిరోధక పథకానికి తెలంగాణ ప్రభుత్వం దామరగుండంలో బీఎల్ఎఫ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా అడవులు, జంతువులు నాశనం అయ్యి జీవవైవిధ్యం ఏర్పడిందని 20 గ్రామాల్లో నివసించే 60 వేల మంది ప్రజలు నిర్వాసితులు అవుతున్నారని అన్నారు.

ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ నడిపిస్తూ ఆదివాసీల కోసం పోరాడిన నాయకులు సూరజ్ టెకమ్, పట్టం సునీత, గజేంద్ర, సురేష్ లాంటి ఎందరో ప్రశ్నించే గొంతుకులను నొక్కుతుందని అన్నారు. దేశ ప్రజలు ప్రభుత్వ కార్పొరేటీకరణకు, సైనికీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ప్రజలు న్యాయమైన వీరోచిత పోరాటాలతో ఫాసిస్టు కగార్ నడిపిన ఎంతటి విధ్వాంసాలకు పూనుకున్నా వెనక్కి తగ్గేదే లేదని ఫాసిస్టులకు ఎవరికైనా హిట్లర్ గతే పడుతుందని, ప్రజలే అంతిమంగా విజయం సాధిస్తారని, చరిత్ర మరోసారి రుజువు చేసి తీరుతుందని, దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట పత్రికలకు విడుదల అయిన లేఖలో పేర్కొన్నారు.

# వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక

నెక్కొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక అనే కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21, దిమూమెంట్ ఇండియా ముంబై వారి సహాయ సహకారాలతో గ్రామ జ్యోతి సొసైటి మదనపల్లి వారి సౌజన్యంతో దేశస్థాయిలో జరుగుతున్నాయి. స్థానిక ఎన్జీవో శ్రీధరణి వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పిల్లలతో నెక్కొండ మండల వరంగల్ డిస్ట్రిక్ట్ యందు మానవ అక్రమరవాణాపై నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. సంస్థ అధ్యక్షురాలు కే.శోభారాణి ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తూ స్వేచ్ఛ కోసం నడక బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహించారు. ఈ బహుత్తర కార్యక్రమానికి వక్తలు మాట్లాడుతూ ఇది స్వాతంత్ర్యం కోసం మేము నడిచే నడక న్యాయం, మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా, పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం, బానిసత్వం లేని ప్రపంచ సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగులో అనేక మందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగులో అనేక మంది బాధితులు రక్షించబడటం మేము చూస్తాం. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణా లు పునరుద్ధరించ డానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దాన్ని ప్రతి చోట మరి ఎప్పటికి రద్దు చేసాం ప్రస్తుతం 21 శతాబ్దంలో కూడా బానిత్వం ఇంకా ఉంది కానీ వ్యక్తులు వస్తు వులుగా కొనబడు తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యయులు రంగారావు, పోలీస్ కానిస్టేబుల్ దర్శనం క్రాంతి, ప్రముఖ వైద్యులు ఈదునూరి రాఘవులు, ఉపాధ్యయులు ఐలయ్య, లక్ష్మణ్, శ్రీదేవి, వినయ్, కోట్ర, ఉమాదేవి, పూర్ణిమ, సుధాకర్ డా.రాఘవన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదన్నపేట కాల్వలో వృద్ధురాలు

### -కాపాడిన బాటసారులు

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేటకు పోయే రహదారిలో రోడ్డును ఆనుకొని ఉన్న ఓ కాల్వలో ఓ వృద్ధురాలు పడి రాత్రంతా కాల్వలోనే పడి ఉన్నది. దీంతో శనివారం ఉదయం కాలినడకన పోయే వారు ఆ వృద్ధురాలిని గమనించి గుంతల నుంచి బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ వృద్ధురాలిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయించారు. కాగా ఈ వృద్ధురాలు ఏ గ్రామానికి చెందినదో తెలియడం లేదు. ఇదిలా ఉండగా నర్సంపేట నుంచి మాదన్నపేటకు పోయే రోడ్డు దుస్థితి బాగా లేదని వర్షం వస్తే రోడ్డంతా జలమయమై గుంతలు నిండుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు దుస్థితిని పట్టించుకోలేదని ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు రోడ్డు నిర్మాణం గురించి పట్టించుకోవాలని కోరుతున్నారు.

## రైతు భరోసాను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం విడ్డూరమని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీల పేరుతో అధికారం చేపట్టి నామమాత్రపు హామీలను నెరవేర్చిందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంలో విఫలం అయిందని అదేవిధంగా రైతు భరోసాపై నాన్చుడు దోరణి అవలంభిస్తూ రైతులను మోసం చేసిందన్నారు. రైతు భరోసాపై నేడు పట్టణంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 10గంటలకు అంబేద్కర్ సెంటర్లో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి పట్టణ నాయకులు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘం, కార్మిక సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఆందోళను విజయవంతం చేయాలని కోరారు.

## బీసీ సంక్షేమ సంఘం ఖానాపురం మండల కమిటీ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండల బీసీ సంక్షేమ సంఘం కమిటిని వరంగల్ జిల్లా ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుండ్రాతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి అశోక్‌తో పాటు, గౌరవ అధ్యక్షులుగా సుంకరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకటేశ్వర్లుగౌడ్, కోశాధికారిగా తూడి కోటేశ్వరరావు, కార్యదర్శిగా తూడి మధు, సహాయ కార్యదర్శిగా చింతకింది శోభన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల వెనుకబాటు తనానికి కారకులైన అగ్రవర్ణ నాయకుల పెత్తనానికి చరమగీతం పాడాలని అన్నారు. బీసీల ఐక్యతతో పాటు బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో మనం కుల వృత్తులుగా వేరైనా మనమంతా ఒక్కటే అనే నినాదంతో ఏకమై ఉద్యమించాలని అన్నారు.జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పోరాట ఫలితంలో భాగంగా కొనసాగుతున్న సమగ్రకుల గణన బీసీల రిజర్వేషన్ల పోరాటంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉండాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందగిరి రజనీకాంత్, కోడి అశోక్‌కుమార్‌యాదవ్, నాయకులు మద్దెల శ్యాంకుమార్‌యాదవ్, మర్రి క్రాంతికుమార్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## బెలోరా వాహనం ఢీకొని రాజస్థాన్ యువకుడు మృతి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో బొల్లోరా వాహనం ఢీకొట్టడంతో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన పట్టణంలోని నగరపంచాయతీ ఎదురుగా ప్రధాన రహదారిపై శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన ఖాదర్‌ఖాన్ అనే యువకుడు నర్సంపేటకు జీవనోపాధి కోసం వచ్చి పట్టణంలోని ఓ మొబైల్ షాపులో పనిచేస్తున్నాడు. టూవిలర్‌పై ప్రధాన రహదారి గుండా వెళుతుండగా ఎదురుగా వస్తున్న బొల్లెరా వాహనం ఢీకొట్టింది. దీంతో ఆ యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా ఆ యువకుడు మృతిచెందాడు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఉప్పరపల్లివాసులు

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఎలాంటి కుల మత బేధాలు లేకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండే ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన గుల్లపల్లి కుమారస్వామి-మమతల కుమారుడు అఖిల్(22) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. కడు పేదరికంలో ఉన్న కుటుంబం పుత్రున్ని కోల్పోయి విషాదంలో మునిగింది.

**-ముందుకు వచ్చిన గ్రామదాతలు....**

కాగా ఆపదలో మేమున్నామంటూ స్పందించే దాతలు మరోసారి ముందుకు వచ్చారు. ఉద్యోగ వ్యాపార, వ్యవసాయ దారుల సంఘం వ్యవస్థాపకులు పులిదేవేందర్‌ముదిరాజ్, గుళ్లపల్లి స్వామిలతో పాటు మరికొంత మంది ఇట్టి సమాచారాన్ని వాట్సాప్‌లో పొందుపరిచారు. దీంతో దాతలు వెంటనే స్పందించారు. వారంతా ఇచ్చిన సహకారం రూ.62083ను పోస్టాఫీస్‌లో చేసిన డిపాజిట్ పత్రాలను శనివారం వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ మాట్లాడుతూ నేటి యువత రోడ్డు భద్రత నియమాలతో పాటు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. కాగా సహకారం అందించిన దాతలకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలుపుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుళ్లపల్లి రమేష్, గుళ్లపల్లి పెద్ద వెంకన్న, మాద్దుల కుమార్, ఒర్సు సాంబరెడ్డి, గుళ్లపల్లి రాజారాం, వెంకన్న, జైపాల్, రాజు, మధూకర్, సతీష్, రాజు, నగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



జెడి ఫౌండేషన్, హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పిఎస్ఎస్ రాజుపేట స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు టీషర్ట్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిళి కవితరెడ్డి,పాఠశాల హెచ్ఎం మంగ్య, విద్యార్థిని ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ పింగిలి కవితరెడ్డి, విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు జెడి ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందని అన్నారు. ఈనాటి విద్యార్థులు పుస్తకాలతో పోటిపడి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. పాఠశాల హెచ్ఎం మంగ్య మాట్లాడుతూ అక్షర రూపం దాల్చిన సిరా చుక్క వెయ్యిమెదల్ల కదలిక అక్షర జ్ఞానంతో ఖండాంతరాలలో మన ఖ్యాతిని వెదజల్లవచ్చని విద్యార్థులకు మేల్కొలిపారు. ఇట్టి సహాయాన్ని అందిపుచ్చుకున్న విద్యార్థులు వారు సమాజంలో వెలుగుతూ సమాజాన్ని వెలుగులలో నింపాలని కొనియాడారు. జెడి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సురేష్, బిక్షపతి, నలిని, కూచన శ్రీనివాస్, వీరన్న, కృష్ణమూర్తి, రమసాగర్, ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామికి గరుఢసేవ

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:

స్వామివారి కళ్యాణం అనంతరం మూడవ రోజు శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామికి ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, వంశపారంపర్య ఆలయ అర్చకులు స్వయంభూగా వెలసిన మర్రిగూడెం శ్రీపురం దేవాలయంలో వైభవంగా గరుఢ సేవ నిర్వహించారు. మండల పరిధి మర్రిగూడెం సమీపంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్స వాలలో భాగంగా 4వరోజు స్వామివారి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు ఉదయం గం.8:30.లకు నిత్యహవనము, బలిహరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం గరుఢసేవ నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం ఆలయంలో వేదమంత్రోత్స రణ, సన్నాయి వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామికి అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో అలంకరించి పూలతో అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, పాల్గొని గరుఢసేవను ప్రారంభించారు. సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. భక్తుల నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం సదస్యం, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, రామాయణం అచ్యుతాచార్యులు, విష్ణువర్ధనా చార్యులు, నందకిషోరా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# టోల్ గేట్ రుసుము వసూలును వెంటనే నిలిపివేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు**

**బిఆర్ఎస్ నాయకుల వినతి**

కాటారం, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సరిహద్దు ప్రాంతమైన మేడిపల్లి వద్ద జాతీయ హైవే వద్ద రుసుము వసూలును నిలిపివేయాలని బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్‌లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు శనివారం వినతి పత్రం అందజేశారు. గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున నేషనల్ హైవే అథారిటీ అధికారులు, కాంట్రాక్టర్లు టోల్‌గేట్‌ను ఎవరికి తెలియకుండానే ప్రారంభించారని వారు ప్రకటనలో ఆరోపించారు. ఈ విషయమై అధికారులను, సంబంధిత కాంట్రాక్టు సిబ్బందిని ప్రశ్నించగా



వారి నుండి సరైన సమాధానం రాలేదన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్ మండలాల నుంచి నిత్యం వందలాది ఇసుక లారీలు హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న నేపథ్యంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి గాడీలు పడ్డాయని వారు వెల్లడించారు. దాంతో అనేక సందర్భాల్లో ప్రమాదాలు జరిగి ఎందరో మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టోల్‌గేట్ రుసుము వసూలు చేయడం సమంజసం కాదని వారు అన్నారు. జాతీయ హైవే అథారిటీ అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే రోడ్డును బాగు చేయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రోడ్డును బాగు చేసిన తర్వాతనే టోల్‌గేట్ రుసుము వసూలు చేయాలని కలెక్టర్‌కు అందజేసిన వినతి పత్రంలో వారు కోరారు. ఇదిలా ఉండగా టోల్ గేట్ ప్రారంభించిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు, భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున టోల్ గేట్ వద్ద నిరసన తెలియజేసి, ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు సరైన న్యాయం చేకూర్చలేదని వారు ఆందోళన చేశారు. వరంగల్ ఏరియా డీఈ కుమారస్వామిని టోల్‌గేట్ ప్రారంభం సమాచారం విషయమై స్థానికులు అడగగా తమకు ఏమి సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

**-తాడిచర్ల బ్రాంచ్ మేనేజర్ సాయి**

మల్హర్‌రావు, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)



మండలంలోని పెద్దతూండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాడిచర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు యొక్క సేవలు మరియు పథకాల గురించి ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాకారుల బృందంచే మ్యాజిక్ షో విద్యార్థులకు మరియు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాడిచర్ల బ్రాంచ్ మేనేజర్ సాయి మాట్లాడుతూ సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్‌పిఎస్ వాత్సల్య చిన్నపిల్లల కొరకు కొత్త స్కీములు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అమీర్ మరియు కళాజాత బృందం సభ్యులు విజయ్ విజేషన్, రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**-పలువురికి తీవ్ర గాయాలు : ఒకరి పరిస్థితి విషమం**

మహాముత్తారం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి(పిపి)–ములుగుపల్లి గ్రామాల మధ్య రెండు ఫల్సర్ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్ని సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన సుడిది రంజిత్, సుడిది ప్రవీణ్ మొగుళ్లపల్లి గ్రామానికి వ్యవసాయానికి పిండి బ్యాగు తీసుకొని ఇంటికి వస్తుండగా స్తంభంపల్లి(పిపి) నుండి కొత్తపల్లికి వెళ్తున్న దుర్గం శ్రీశైలం, దుర్గం శివతో పాటు మరో మహిళ ఫల్సర్ బండి గ్రామ శివారులో ఢీకొనడంతో స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన అన్నదమ్ములకు తీవ్ర గాయాలు కాగా 108ద్వారా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. రంజిత్ కోమాలోకి వెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఆసుపత్రి వారు హైదరాబాద్‌కు మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు తెలిపారు. కాగా కొత్తపల్లి వూపు వెళ్తున్న వారికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.

## నూతన వ్యవసాయ అధికారిగా శ్రీజ

మల్హర్‌రావు, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)



మండల నూతన వ్యవసాయ అధికారిగా బొల్లంపల్లి శ్రీజను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న అత్తె సుధాకర్ డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా భీమారం మండలానికి వెళ్లగా నూతనంగా శ్రీజ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా కలిసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## రోగపు కుక్కల స్వైర విహారం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)

భూపాలపల్లి మున్సిపాలిటీ 14వ వార్డు జంగేడుల సుమారు 50 కుక్కలకు మచ్చలతో కూడిన రోగం సోకిన కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రోడ్డుపైకి రావాలంటే జంకుతున్న ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని జంగేడు ప్రజలు మాట్లాడుతున్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

తరిగొప్పుల, అక్టోబరు 19 (ప్రభాతవార్త) :



తరిగొప్పుల మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో వడ్లధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేయాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనిత రాజేశ్వర్‌గౌడ్, ఎమ్మార్వో నాగేశ్వర చారి, ఏవో మనోహిత్ విక్రమ్‌రావు, పంచాయతీ కార్యదర్శి రవీందర్, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బెల్లంరాజు, నాయకులు అర్జుల సంపత్‌రెడ్డి, సుదర్శన్, వంగరామారాజు, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, దూదిపాల మైపాల్‌రెడ్డి, భూక్య రవి, పాండ్యాల రమేష్, నేతుల సత్తయ్య, బత్తిని సూరి, భోగం శ్రీనివాస్, భాషబోయిన రాజు, నీల సంపత్, కార్యకర్తలు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషిచేద్దాం

బచ్చన్నపేట, అక్టోబరు 19 (ప్రభాతవార్త) :



దేశంలోనే వరిధాన్యం పండించడంలో తెలంగాణ రాష్ట్రం రెండవస్థానంలో నిలిచిందని రైతాంగానికి భరోసాగా ప్రభుత్వం ఉండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కొడ్వటూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనులు తెచ్చుకొని పోటీపడి పనులు చేసుకుందామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, రైతాంగానికి పెద్దపీట వేయాలన్నారు. రైతులకు బోనస్ అనేది సన్నధాన్యంకే కాకుండా దొడ్డుధాన్యంకు కూడా ఇవ్వాలని, సీఎం దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు, సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, డీఆర్‌డీఏ అడిషనల్ డీఆర్‌డీఏ బోనగిరి శ్రీనివాస్, డీపీఎం వినిత, పాక్స్‌చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, కృష్ణవేణి, సీసీలు సత్యనారాయణ విజయలక్ష్మి, తిరుపతమ్మ, నరసింహులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన ఎస్‌జిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

మహాముత్తారం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ఐ ఖో-ఖో అండర్/14 ఇయర్స్ విభాగంలో మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థిని సుమలత అత్యంత ప్రతిభ కనబరిచి నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాల్గొంటుందని ఎస్‌జిఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సిరంగి రమేష్ అభినందించారు. సుమలత ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శరీఫ్ మహమ్మద్, వైస్ ప్రిన్సిపాల్ బి.రవి, ఫిజికల్ డైరెక్టర్ ఎం.భాను ప్రకాష్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శుభాభినందనలు తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇరువురికి జైలు శిక్ష

**-ఒక్కొక్కరికి రూ.1000- జరిమానా**

కాటారం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇరువురికి జైలు శిక్ష పడ్డ సంఘటన జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో చోటుచే సుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇబ్రహీంపల్లి, గూడూరు గ్రామాలకు చెందిన దబ్బెట చంద్రశేఖర్, పొట్ల సన్నీలకు డ్రంక్ డ్రైవ్‌లో భాగంగా కాటారంపోలీసులు కేసు నమోదు చేశారు. ఈనేపథ్యంలో భూపాలపల్లి జడ్జీ విచారణ జరిపి 4రోజుల రిమాండ్‌తో పాటు ఇరువురికి ఒక్కొక్కరికి రూ.1000/-జరిమానా విధించినట్లు తెలిపారు. శిక్షపడిన సదరు వ్యక్తులను పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ శనివారం తెలిపారు.

# పట్టభద్రుల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఉద్యోగ సంఘాలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి బి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్ ఆదిలాబాద్; నిజాంబాద్, మెదక్ నాలుగు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ ఫోర్స్ అధినేత బి.నరేందర్ రెడ్డి విద్యావంతులు, మేధావులు, కళాకారులు దళిత సంఘాలు అత్యధికంగా మెజార్టీ సాధించి గెలిపించుకుందామని అడ్వకేట్ గడ్డం సంజీవ్, కామెర్ల లక్ష్మణ్, సాతూరి రాజమౌళి, గడ్డం రఘు అన్నారు. పట్టభద్రుల ఓటర్ నమోదు కోసం నవంబర్ 6 లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా



అన్నారు. వివరాలకు 9652803904. 984 9352471కు ఓటర్ నమోదును చేసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు.




# సర్కిల్ సుందరీకరణకు వ్యాపారస్తులు పదిరోజుల్లో కాళీ చెయ్యాలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న దుకాణ సముదాయాలను కూడా అర్బన్ డెవలప్మెంట్ ఆదేశాలను అనుసరిస్తూ అర్బన్ అథారిటీ కూడా పరిధిలో ఉన్న బస్టాండ్ సర్కిల్లో ఉన్న చిన్న చిన్న కుటీర పరిశ్రమలను సుందరీకరణకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు సందర్భంగా తెలిపారు. స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ కూడా డెవలప్మెంట్ అథారిటీ ఆదేశాల మేరకు సుంధీకరణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు చేసి వెంటనే దుకాణ సముదాయాలను స్వతగా తొలగించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సంతాజి పాక రమేష్ జగన్ రాజయ్య గౌడ్, డాక్టర్ రమేష్ బాబు, అంబాల స్వామి, వ్యాపారస్తులు జంపాల రాజు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యక్షుడిగా బిక్షపతి నియామకం

హసన్ పర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:



హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన దీకొండ బిక్షపతిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర బాధ్యులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారుల ఐక్యతకు తన వంతు సహకారాన్ని అందిస్తానని, ఇస్తానని ఉద్యమకారులకు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి సహాయ సహకారాలు అందకపోవడం బాధాకరమన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు భాషాబోయిన రవీందర్ యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షుడు చిలువేరు రమేష్, ఇతర ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 15 లీటర్ల గుడుంబా స్వాధీనం -స్థానిక ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్

శాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



శాయంపేట మండలం గంగిరేణిగూడెం గ్రామంలో పోలీసులు చూసి పారిపోతున్న వ్యక్తిని తనిఖీ చేయగా అతని దగ్గర 15 లీటర్ల గుడుంబాను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఐ తెలి పిన వివరాల ప్రకారం మండలం లోని ప్రగతిసింగారం, వసంతాపూర్ గ్రామాల్లో పెట్రోలింగ్ ముగించుకొని నేరుగా గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన బానోతు రమేష్ అనే వ్యక్తి ఇంటి వద్ద గుడుంబా తయారు చేసి విక్రయానికి వెళ్తున్నాడనే సమాచారం మేరకు రమేష్ ఇంటి వైపుకు వెళ్ళగానే పోలీసుల రాకను గమనించి తన వద్ద ఉన్న గుడుంబా ప్యాకెట్లను అక్కడ పడవేసి పారిపోయాడు. వెంటనే పోలీసులు అతన్ని పట్టుకొని 15 లీటర్ల గుడుంబాను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# శీలం మల్లేష్‌కు ఘన నివాళి అందించిన కాంగ్రెస్ వాదులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో శీలం మల్లేష్ 7వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళి అర్పించి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి హాజరై మాట్లాడుతూ.. శీలం మల్లేష్ అప్పటి మొదటి తరం నాయకులతో సింగపూర్ రాజేశ్వరరావు లక్ష్మి కాంతారావు అగ్రవ చారి ముఖ్య నాయకులతో సంబంధాలు కలిగి ఉండే వారని, వారి పట్ల గౌరవం ప్రతి ఒక్కరికి ఉండేదని, 7వ వర్ధంతికి హాజరవ్వడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డితో పాటు సుకిన సంతాజి, గోలి రాజేశ్వరరావు, అంబాల శ్రీకాంత్, గొర్రె మహేందర్, జగన్, పాక రమేష్, కదారి సురేందర్, అంబాల స్వామి, అర్జున్‌తోపాటు శీలం మల్లేష్, కదారి సురేందర్, అంబాల స్వామి, అర్జున్‌తో పాటు శీలం మల్లేష్, కుమారుడు శీలం అనిల్ కుమార్‌తో కలిసి వ్యక్తిగత సమస్యలపై ఆరా తీశారు.

## విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలి

పర్వతగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త


విద్యార్థులు పాఠశాలకు వంద శాతం హాజరయ్యేలా చూడాలని పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. మూడవ శనివారం అయినందున పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్య, దాని సంబంధిత కార్యాకలాపాల ప్రయోజనాల కోసం ఉపకార వేతనాలు, ఉన్నత విద్యాసంస్థలకు, ఉద్యోగ నియామక సంస్థలకు ఏపీఏఏఆర్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి) ఐడి కార్డును ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని దానికి తల్లిదండ్రులు అంగీకారం తెలపాలని కోరారు. ఈ సమావేశంలో 20మంది తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

సంగెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని 87లక్షల 1092 రూపాయలు గల విలువైన చెక్కులను అదేవిధంగా అనారోగ్యాలకు గురై సీఎం సహాయనిధి క్రింద అర్హులైన 750మంది లబ్ధిదారులకు 2,35,7500 అందజేశామని, అదేవిధంగా ఎల్వోసీ పథకం ద్వారా 57 మంది లబ్ధిదారులకు 1,4,45000 రూపాయల విలువైన చెక్కులను నియోజకవర్గంలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందజేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్యేయమని ఇందులో ఎలాంటి అపోహలు కానీ, అనుమానాలు లేవని, ఇది కుటుంబ పాలన కాదని, ప్రజాపాలన అని గుర్తుంచుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో అయినా సరే ఏ పార్టీ బేధం లేకుండా ఎవరికైతే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు లబ్ధిపొందలేకుంటే నేరుగా మా వద్దకు రావచ్చని తెలిపారు. గ్రామాల్లో అర్హులై ఉండి ఒక వేళ వేరే పార్టీకి చెందిన వారైై ఉంటే అట్టి కుటుంబాల పట్ల కాంగ్రెస్ మండల నాయకులు, స్థానిక నాయకులు కానీ పక్షపాత వైఖరి చూపినట్లయితే అట్టి నాయకులు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇందిరమ్మ కమిటీల సూచనల మేరకు ఇండ్లు ఎంపిక చేస్తారని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని కమిటీలు అనేవి కేవలం సంక్షేమ పథకాలు అందరికి అందివ్వాలన్నదే ధ్యేయంగా ఉంటాయే తప్పా కమిటీలకు ఎలాంటి అర్హతలు ఉండవని, సంక్షేమ పథకాలన్ని గ్రామ సభల ద్వారా అధికారుల సమక్షంలోనే ఇందిరమ్మ ఇండ్లను ఏర్పాటు చేస్తారని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని, ఇది ప్రజాపాలన అని కుటుంబ పాలన కాదని, పార్టీలతో సంబంధం లేకుండా అందరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తానని ఆయన మరోసారి హామి ఇచ్చారు. . ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పంచించిన చివరి ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ-గ్రేడ్‌కు 2320, మద్య రకానికి 2300 ధర చెల్లింస్తుందని సన్న ధాన్యానికి 500బోనస్ అందిస్తుందని ఇందులో తమ ధాన్యం 17తేమ శాతం ఉండేట్లు చూసుకోవాలని సన్నధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుంటేనే రైతులకు పంట బోనస్ 500 వర్తిస్తుందని, ప్రైవేటు వ్యాపారస్తులకు విక్రయిస్తే బోనస్ వర్తించదని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా రవాణా హమాలీలు, గోనె సంచులు కొరత రాకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ




కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సోమిడి అంజన్‌రావు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగామ రమేష్, కాపులకనపర్తి సొసైటి చైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, ఏపిఎం కిషన్, డీఆర్‌డీఏ సీసీ బొజ్జ సురేష్, సంగెం మండల కాంగ్రెస్ నాయకులు మెట్టుపల్లి రమేష్, నాగరాజు, సారంగపాణి, పాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోనె కుమారస్వామి, గ్రామ నాయకులు కొత్తకొండ కార్తిక్, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం గీసుగొండ మండలంలోని ఊకల్ రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మండల పరిధిలోని కోనాయమాకుల రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల తహసీల్దార్, ఎంపిడివో, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ కోర్టులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియమించాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ పత్రిక ప్రకటనలో జిల్లా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటూర్ నాగారం ఐటిడిఏలో ఏజెన్సీ ఎస్‌డిసి నిర్వహించకపోవడంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆవేదన చెందారు. ఎస్‌డిసి నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని ప్రకటనలో కోరారు. ఏజెన్సీ మండలాల్లో తహసీల్దార్లకు 1/70 చట్టం, పెసా చట్టంపై అవగాహన లేకపోవడంతో చట్టాల విరుద్ధంగా గిరిజనేతరులకు ప్రభుత్వ భూములను పట్టాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంకటాపురం మండల కేంద్రంలో గ్రామ కంఠాల భూములు నేటికి 1/70 చట్టం విరుద్ధంగా క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ, రెవిన్యూ అధికారులను ప్రకటనలో కోరారు. ఏజెన్సీ ఇసుక పాలసీ విధానానికి విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని, జిల్లా అధికారులు చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆగ్రహించారు. రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక రీచ్‌లు ఐటిడిఏ ద్వారానే నిర్వహించేలా అధికారులు ఇసుక పాలసీ రూపొందించాలని కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇసుక పాలసీ విధానం, భూమాత పై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెలిపారు. గ్రామ కంఠాలు ఆక్రమణ జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ ఉద్యమాల ద్వారానే హక్కుల చట్టాలు అమలుకు నోచుకుంటాయని, ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతగా హాజరు కావాలి

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమవంతు సహకారం

లక్ష్మీదేవిపేట మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి

స్కూల్ పరిరక్షణ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి



**వెంకటాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతగా హాజరు కావాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లి దండ్రులతో పాటు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి, మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ఉత్తమ పేరెంట్ మూడ్ వీరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు వారి తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు. స్కూల్ పరిరక్షణ కమిటీ చైర్మన్, లక్ష్మీదేవిపేట మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడానికి, విద్యార్థుల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ లు పంజవేని స్వరూప, కవిత, ఉపాధ్యాయులు బండి సురేష్, పద్మ, పెండ్యాల సలేంద్రం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికం

బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్న డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. గ్రూప్ 1 పరీక్షపై మొదటి నుండి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన తెలిపారు. గ్రూప్ 1 అభ్యర్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతుందని, కోర్టులో కేసులు ఉన్నప్పటికీ ప్రభుత్వం గ్రూప్ 1 నిరుద్యోగ అభ్యర్థుల గోడును పట్టించుకోకుండా, పట్టుదలతో ముందుకు వెళ్తుందని తెలిపారు. మొదటి నుండి ప్రభుత్వ అలసత్వ ప్రభుత్వం అలసత్వాన్ని, ప్రభుత్వ మొండి వైఖరిని ప్రదర్శిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గ్రూప్ 1 నిరుద్యోగ అభ్యర్థుల అండగా ఉంటున్నాడని, నిరుద్యోగులకు అన్యాయం జరిగితే తప్పని సరిగా మద్దతు తెలుపుతాడని అన్నారు. గ్రూప్ 1 అభ్యర్థుల సమస్యల జీవో 29 పై సంపూర్ణ పరిజ్ఞానం ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చర్చలు జరపాలని ఆయన తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేయాలని భూక్య జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

# గొత్తికోయ సమస్యలకు ఇప్పట్లో మోక్షముందా....?

మొండ్యాలతోగును సందర్శించిన కలెక్టర్ ఆదేశాలు గాలికేనా

అంగన్‌వాడీ కేంద్రం, చేతి పంపు హామీ ఏమైంది

ఆరు నెలలు దాటినా ఆదేశాలు గాలికి వదిలారు

బట్టలు లేకుండా పిల్లలు పెద్దలతో కూరగాయలు విక్రయం

కొండపర్తి, మొండ్యాలతోగు, గొత్తికోయల సమస్యలు పట్టించుకునేదెవరు

**తాడ్వాయి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** గొత్తికోయల సమస్యలకు ఇప్పట్లో మోక్షముందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అటు పస్ర, ఇటు తాడ్వాయి మధ్యలో హైవే రోడ్డు పక్కనేగల దట్టమైన అడవుల్లో ఉంటున్నారు. పొరుగు రాష్ట్రమైన ఛత్తీష్‌ఘడ్ నుండి 20 సంవత్సరాల నుండి బ్రతుకుదెరువు కోసం వచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వారి గూడెంను సందర్శించిన దాఖలాల్లేవు. ఈ విషయం తె లుసుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గత నెలలో ఈ గూడెంలను సందర్శించారు. కనీసం బట్టలు లేకుండా ఉన్నటువంటి గొత్తికోయల చిన్నారులను చూసి చెలించిపోయారు. వీరి జీవన విధానం చూసిన ఆయన అధికారులు ఇప్పటికైనా ఎవరైనా వచ్చారా ఇక్కడికి అని ప్రశ్నించారు. స్వచ్ఛంధ సంస్థవారు తప్ప మరే అధికారి తెలియదని వారు బదులిచ్చారు. వాగు సమీపంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వీరు కలుషిత నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. చేతి పంపు లేదని, వాగునీటినే తాగుతున్నామని తెలిపారు. అంతే కాకుండా తమ గూడెంలో కరెంటు లేదని, రోడ్డు పక్కనే ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పక్షపాతం చూపిస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, తల్లిదండ్రులమైన మేము చదువు లేక అజ్ఞానులైనామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మా పిల్లలనైనా చదివిద్దామంటే అంగన్‌వాడీ కేంద్రం లేదు. చలికి, వర్షానికి వేసుకోవడానికి బట్టలు కూడా లేని దుస్థితిలో ఉన్నామని వాపోతున్నారు. వారం రోజుల్లోగా చేతి పంపు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ ఏర్పాటు కష్టంగా ఉందని, దానికి బదులుగా సోలార్ లైట్లు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. అడవిలో ఉంటున్నామి అధైర్యపడవద్దని అన్నారు. ఏ సమస్య వచ్చినా అధికారుల దృష్టికి తీసురావలన్నారు. కలెక్టర్ అధికారులను ఆదేశించి ఆరు నెలలు దాటింది. అధికారులు మాత్రం మొండ్యాలతోగును, కొండపర్తిని సందర్శించలేదని ఆ గూడెంల గొత్తి కోయలు తెలిపారు. అడవిలో ఉంటున్న మా బ్రతుకులు ఇంతేనా అంటూ గొత్తికోయలు కన్నీంటి పర్యంతమైనారు.



ములుగు వార్త

## అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** శనివారం మల్లంపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో ఉన్న మార్కెట్లో జంగాలపల్లిలోని గోవిందరావు పేట 01 మార్కెట్లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకునే వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ అవసరం ఉన్నందున నిర్మించుట జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని చుట్టూ స్టెప్స్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపం ఉంటే బిల్లుల్లో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఏపిఓ రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితీ సెక్రెటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను గ్రామ సభల ద్వారా ఏర్పాటు చేయాలి

పసర సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** మండలంలోని పసర గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం గ్రామ కమిటీ సమావేశం గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ, మండలంలో రాజకీయాలకు అతీతంగా గ్రామ పంచాయితీల వారీగా గ్రామ సభలు జరిపి గ్రామ పంచాయితీ గ్రామ ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను అర్హులని గుర్తించాలని, ఇండ్ల స్థలాలు ఉన్న ప్రజలందరికీ, ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పసర గ్రామంలో మంచినీటి కొరతతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో ఎర్రగుంట దగ్గర ఉన్న బోరు మోటార్ చెడిపోయి రెండు నెలలు గడుస్తున్నా గ్రామ మండలాధికారులు పట్టించుకోవడం లేదని, పలుమార్లు గ్రామ అధికారులకు విన్నవించిన స్పందన లేకుండా పోయింది అన్నారు. గ్రామ మండలాధికారులు వెంటనే స్పందించి బోరు మోటార్‌ను రిపేర్ చేసి గ్రామంలోని ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు పల్లపు రాజు, మంచోజు బ్రహ్మచారి, సోమ మల్లారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, గొర్ల శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, జిట్టబోయిన రమేష్, రెడ్డిపురుషోత్తం రెడ్డి, పిట్టల అరుణ్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, జిట్ట బోయిన అరవింద్, దేవరాజు గట్టు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంట మైదానంలో డ్రైవింగ్‌శిక్షణ చర్యలు నిషేధం

*జనగామ టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



బతుకమ్మ కుంట మైదానంలో డ్రైవింగ్‌శిక్షణ చర్యలు నిషేధం విధించినట్లు జనగామ ఎస్‌హెచ్ఓ మహేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంటలో జరిగిన సంఘటనపై చట్టపరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని, బతుకమ్మ కుంట ప్రదేశంలో ఎలాంటి టూ వీలర్, ఫోర్ వీలర్ డ్రైవింగ్ శిక్షణ చేపట్టకూడదని, బతుకమ్మ కుంట ప్రదేశం వాకర్స్, చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంగా మాత్రమే సూచించడం జరిగిందన్నారు. కుంటలో బట్టలు ఉతకడం చేయరాదని, చిన్నపిల్లలు ఈతకొట్టరాదని, ఎవరైనా బతుకమ్మ కుంటలో నిబంధనలు ఉల్లంఘించి టూ వీలర్ కానీ ఫోర్ వీలర్ కానీ శిక్షణ చేపడితే వారిపై చట్టరిత్యా కేసునమోతోపాటు కఠినచర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం రాజవరం గ్రామ శివారులో తాటికాయల క్రాస్‌రోడ్డు సమీపంలో సిరిపత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియంశ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దన్నారు. రైతులు గవర్నమెంట్ రేటు ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతులు తేమశాతం 8శాతం నుంచి 12శాతం వరకు గ్రేడ్ వచ్చే విధంగా రైతులు చూసుకోవాలని కోరారు. రైతులు ఆధార్‌కార్డుకు ఏ బ్యాంక్ లింక్ ఉంటే ఆఖాతాలో ఐదురోజుల్లో రైతుబ్యాంకు ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. దళారులు రైతులను మోసం చేసినట్లయితే తెలుపాలని, రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, ఎమ్మార్వో సరస్వతి, ఏడీఏ వసంత, మాజీ ఎంపీటీసీ ఎం.లలితశ్యామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీవో మధుసూదన్‌చారి, పాలాపెల్లి రంజిత్‌రెడ్డి, ఇల్లందుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య వేంకటేశ్వరస్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణంను కన్నుల పండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హన్మకొండ జిల్లా దామెర గ్రామ వ్యాస్తవ్యులు చల్ల రామచంద్రారెడ్డి-రామ, కుమారుడు విజయచందర్‌రెడ్డి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది వీరన్న, రాజశేఖర్, విశాల్ భక్తులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తరిగొప్పుల, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్లకొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, వైస్‌చైర్మన్ జీవన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఐకేపీ సెంటర్‌లోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలోపార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, అబ్దుల్‌నాగారం గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి, నూకల బాల్‌రెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్య, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు పందుగ కనకయ్య, నర్సింములు, అధికార ప్రతినిది ఇంద్రారెడ్డి, మండల కార్యదర్శి సుంకరి రాజు, గొలుసుల రాజు, చెన్నూరి మహేందర్, సిరిగిరి దాసు, నర్సింహులు, సీనియర్ నాయకులు శివకుమార్, దామెర లూకా, తామస్, సుంకరి యాదగిరి, నామ్‌శ్రీను, మామిడాల కొముర్రెల్లి, భిక్షపతి, తలకొక్కుల రవి, సంపత్‌రెడ్డి, మూల రాములు, భాషబోయిన రమేష్, ఎర్రవెల్లి దానియేలు, సుంకర ఈశ్వరయ్య, పురుమాని రమేష్, శెట్టి సదయ్య, చింతల రవి, అనిల్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఎంబాడి రవీందర్ కుటుంబానికి నన్నపునేని పరామర్శ

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని రవీందర్ శనివారం వారి నివాసానికి వెళ్లి రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం కరీమాబాద్‌కు చెందిన బొరిశెట్టి తులసీదాస్ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు.

## జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -మణుగూరు డీఎస్పీకి టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు వినతి

*మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్19 :*

ఇల్లందులో జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు డివిజన్ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)ఆధ్వర్యంలో నాయకులు శనివారం మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందులో జర్నలిస్టు నిట్టా సుదర్శన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్, వి. కృష్ణమోహన్, రాపర్తి శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, దాసరి వెంకట్, మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సభ్యత్వంలో భాగంగా శనివారం కాశీబుగ్గ చౌరస్తాలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. అధ్యక్షులు కందిమళ్ళ మహేష్ ఆదేశాల మేరకు ఓబిసి మోర్చా సభ్యత్వ ప్రముఖ్ కొమాకుల నాగరాజు సమక్షంలో కాశీబుగ్గ చౌరస్తాలో నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఉద్యమంగా సాగుతుందని అనేక మంది వర్తకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు స్వచ్ఛందంగా వచ్చి తమ సభ్యత్వాన్ని వారి సెల్‌ఫోన్లలో నిక్షిప్తం చేసుకున్నారని తెలిపారు. వారికి వరంగల్ జిల్లా ఓబిసి మోర్చా ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ నాయకత్వాన్ని సమర్ధస్తూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త మోర్చా ఇన్‌చార్జి వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్, సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, కనుకుంట్ల రంజిత్, సిద్ధం నరేష్ పటేల్, ఎరుకల రఘునాథరెడ్డి, బైరి శ్యాం సుందర్, మడిపల్లి నాగరాజు గౌడ్, చిమ్మని శ్రీకాంత్, కందగట్ల మల్లిఖార్జున్, మెంద్రాతి వెంకటేశ్వర్లు, మునిగిరాల సతీష్, రాయరాకుల భగీరథ, కోట సతీష్ పాల్గొన్నారు.

## శ్రీదేవికి న్యాయం చేయాలి

### -మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి

*మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్19 :*



మణుగూరు మున్సిపాలిటీలోని మెప్మాలో పనిచేసిన శ్రీదేవికి న్యాయం చేయాలని మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు మున్సిపాలిటీలోని మెప్మాలో తనకు అన్యాయం జరిగిందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా నిరహార దీక్ష చేస్తున్న మెప్మా బాధితురాలు శ్రీదేవికి శనివారం మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో మహిళలు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మున్సిపాలిటీ అధికారుల వెంటనే శ్రీదేవికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బి.సమ్మక్క, డి.నిర్మల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల మాధ్యమం టీచర్ డిప్యుటేషన్ పట్ల పేరెంట్స్ ఆగ్రహం

*అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త.*

మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించే టీచర్ మంజుల భద్రాచలం పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్ళడంపట్ల పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి పేరెంట్స్ అధికసంఖ్యలో హాజరైనారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతం తగ్గుతుందని,పేరెంట్స్ తమపిల్లలు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని,పిల్లలను టీవీలకు మొబైల్స్ కు దూరంగా వుంచాలని,ముఖ్యంగా పదవతరగతి పిల్లల చదువుపట్ల పేరెంట్స్ శ్రద్ధ వహించాలని కోరారు.ఎస్ఎంసీ అనుమతి లేకుండా ఆంగ్లం బోధించే టీచర్‌ను ఎలా డిప్యుటేషన్‌పై పంపించారని పేరెంట్స్ ప్రధానోపాధ్యాయుడిని అడుగగా,దసరా సెలవులలో జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలమేరకు పంపాల్సి వచ్చిందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.ఆంగ్లం,తెలుగు మీడియంలో బోధించే పాఠశాలలో ఇద్దరు ఆంగ్లం బోధించే టీచర్లు తప్పకుండా వుండాలనే ఆలోచన జిల్లా ఉన్నతాధికారులకు లేదా అంటూ పేరెంట్స్ ప్రశ్నించారు.గత సంవత్సరం అధ్యాపకులు పూర్తి స్థాయిలో వుండటం వల్లనే మండలంలో మన పాఠశాల పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న తెలిపారు.ఇప్పటికైనా మండల,జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి పాఠశాలకు ఆంగ్లం బోధించే టీచర్‌ను నియమించాలని, లేనిపక్షంలో గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేరెంట్స్ తెలిపారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024 వాల్ పోస్టరను కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామిలచే శనివారం కలెక్టర్ కార్యాలయంలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి, మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని ఈ టెస్టుల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులలో సైన్స పట్ల అభిరుచి శాస్త్రీయ దృక్పథం పెంపొందించవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలోని పాఠశాలల యాజమాన్యాలు 8,9,10వ తరగతిలో చదివే విద్యార్థులు ఈ టాలెంట్లలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్లలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండల స్థాయిలో నవంబర్ 28న రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14, 15, 16 తేదిలలో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు ఈ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించాలని దానికి సహకరించాలని కోరారు. చెకుముకి ప్రశ్నా పత్రాలు కావలసినవారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్లను సంప్రదించాలని పూర్తి సమాచారం కోసం 9701147528 ఈ నెంబర్లో సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ బొట్ల సాంబయ్య, కోశాధికారి బొట్ల కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, హర్భజన్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ములుగు అసోసియేషన్ నూతన కమిటీ

## రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్ శుభాకాంక్షలు

**ములుగు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్ను హైదరాబాద్లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంప నాగేందర్కు పూల బొకే అందజేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్ నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కు మరియు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్కు తన వంతు సహాయ సహకారాలు ఎల్ల వేళల ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్. లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్ మరియు అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# పెండింగ్ డీఏలు విడుదల చేసి జీఓ 317 రద్దు చేయాలి

## తెలంగాణ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యాకూబ్ పాషా

**నడికూడ,ప్రభాతవార్త:**

ఈ నెల 23 వ తేదీనా జరుగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పెండింగ్లో ఉన్న డీఏలు విడుదల చేయాలని జీఓ నంబర్ 317 రద్దు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యూఎస్ఏ యాకూబ్ పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 317 జీవోల వలన ఎందో మంది ఉద్యోగుల జీవితాలు చిన్నాబిన్నం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతిగా ఉండలన్నారు. అదే విదంగా పీఆర్సీ కూడా తక్షణమే ఇవ్వాలని అన్నారు. దీపావళి వరకు పెండింగ్ డీఏలు ఇవ్వకుంటే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి గోవిందు నవీన్కుమార్, రవి, సీ.ఓ ఆసిఫ్ఖాన్, ఏలియా, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.



# మామిడిసాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా ఉద్యానవన,పట్టుపరిశ్రమల అధికారి జినుగు మరియన్న**

**మరిపెడ,అక్టోబర్19,ప్రభాతవార్త:**

మామిడితోటలను సాగుచేసే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం మండలంలోని బుర్హాన్పురం గ్రామంలోని మామిడితోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మామిడిసాగు 13006 ఎకరాల్లో సాగు చేస్తున్నారని మామిడితోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మదశలో ఉన్నాయని తెలిపారు. మామిడితోటలు ప్రతి యేటా కాపుకాయడానికి జూలై, ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు వేసి కలియదున్నాలన్నారు. లీటర్ నీటికి 10గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఆకుగూడు పురుగు నివారణకై లీటర్ నీటికి రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరిపాస్, ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండంతో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మకత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్ధతులు బిందుసేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చిరొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తుమడుల పద్ధతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడిరకాలు, నూతన రకాలు సాగు చేయాలని తెలిపారు. వారి వెంట బుర్హాన్పురం మామిడితోటల రైతులు, అధికారులు పాల్గొన్నారు.



# అలా వైకుంఠదామంలో

## నత్తకే నడక నేర్పేలా నిర్మాణ పనులు

## మూడేళ్లుగా కొనసా...గుతున్న వైనం

## పట్టించుకోని అధికారులు

**పరకాల,ప్రభాతవార్త:**


జీవితంలో చివరి మజిలీ అయిన శ్మశానం ఆహ్లాదకరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం కోటి రూపాయలు ఖర్చు చేసి పరకాల పట్టణంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. పురాణాల్లో చెప్పే వైకుంఠం శ్మశానంలో కనిపించేలా ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలనే లక్ష్యం. దానికి వైకుంఠ దామం అనే నామకరణం చేసింది. అయితే పరకాలలోని శ్మశాన వాటికలో పరిస్తితి ఇందుకు పూర్తి బిన్నంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర నిదులు రూ కోటి వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠ దామం పనులు మూనాళ్ళ ముచ్చటగా మారింది. వైకుంఠ దామం పనులు ప్రారంభమై మూడు సంవత్సరాలు గడుస్తున్న నిదుల కొరతతో పనులు నిలిచిపోయాయి. వైకుంఠదామం నిర్మాణ పనులు పూర్తయ్యేదెపుడో అర్ధం కాని వింత పరిస్తితి ఉంది. పరకాల పురపాలక



సంఘం పరిదిలో జనాభా అధికంగా ఉండడంతో శ్మశానవాటిక నిర్మాణానికి గత ప్రభుత్వం 2021 డిశెంబర్ నెలలో రాష్ట్ర నిదులు నుండి కోటి రూపాయలు మంజూరు చేసింది. అదే సమయంలో వైకుంఠదామం నిర్మాణ పనులను ప్రారంబించారు. పనులు మూడు రోజులు ముందుకు ఆరు రోజులు వెనక్కి అన్నట్టుగా సాగాయి. అయితే చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. నిర్మాణ పనులు మొదలుపెట్టి పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు ప్రస్తుతం సీఎస్ఐ పాఠశాల వెనక పరకాల పెద్ద చెరువు తదితర ప్రాంతాల్లో దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అక్కడ నీరు, నిల్వ నీడ లేక, కరెంట్ తదితర కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి వారి బందువులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టెంటు వేసుకుని ట్యాంకర్ ద్వారా నీళ్ల తెప్పించుకునే దుస్తితి ఏర్పడింది. మనిషి చనిపోతే చివరి మజిలీకి అనేక తిప్పలు పడుతున్నారు.

**60 శాతం పనులే పూర్తి**

పరకాల పట్టణ పరిదిలో చలివాగు పంపు హౌస్ వద్ద చేపట్టిన వైకుంఠదామం నిర్మాణ పనులు కేవలం 60 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రెండు బర్నింగ్ ప్లాట్ ఫామ్లు, రెండు వేయిటింగ్ హాల్లు, పూజా మండపం టాయిలెట్స్ కట్టెలు భద్రపరిచే గది ఆఫీసు రూం, ప్రహరీ నిర్మాణాలు పూర్తయ్యాయి. గ్రీనరీ, లైట్లు, స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు, ఏర్పాటు చేయాలి, కాని ఏడాదిన్నర కాలంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వైకుంఠదామం పరిసరాలు కంపచెట్లతో నిండిపోయి అద్వానంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి వెంటనే వైకుంఠదామం పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# తడిచెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి

## ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్పో ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

తడిచెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ వెంకటేశ్వర గార్డెన్‌లో బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత స్టాళ్లను ప్రారంభించారు. ఆయా కంపెనీలు రూపొందించిన యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్ధతులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తడి చెత్తను సమర్ధవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకుని స్వచ్ఛ వరంగల్‌గా తీర్చి దిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆస్పత్రులు, హోటళ్లు, అపార్టుమెంట్‌ల్లో ప్రతిరోజు వెలువడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా బయో గ్యాస్, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్పోలో తెలుసుకుని వాటిని వినియోగించుకుని ఆర్థిక లాభాలు పొందాలని సూచించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం పచ్చ నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ రోజు బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి సహకారంతో తడిచెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రతిరోజు నగరం నుంచి వెలువడే 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు, ఇంటింటి నుంచి వెలువడే తడిచెత్తను కంపోస్ట చేసి యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియను దేశంలోని వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రదర్శనపై ఆస్పత్రులు, హోటళ్లు, అపార్టుమెంటుల యాజమానులు అవగాహన కల్పించుకోవాలన్నారు గ్రేటర్ వరంగల్ నగరంలోని రెండు ద్వితీయ ట్రాన్స్ ఫర్ స్టేషన్లు, డ్రై రిసోర్సు సెంటర్లు ద్వారా ప్రతి రోజు ఇంటినుంచి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా రాంపూర్ డంపింగ్ యార్డులో బయో మైనింనగ్, అమ్మవారిపేటలో పికల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజల భాగస్వామ్యంతోనే తడి, పొడి చెత్తను సమర్ధవంతంగా నిర్వహించి ఎరువుగా మార్చుకోవడానికి బల్దియా ఆధ్వర్యంలో కార్యచరణ ప్రణాళిక రూపొందించిన స్వయం సహాయక సంఘాల సభ్యులను, కాలనీ అసోసియేషన్‌లను భాగస్వామ్యం చేస్తూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో తడిచెత్త, ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కుల్లో విండో కంపోస్టు, నర్స రీల్లో వేస్టేజ్ ద్వారా వర్మీ కంపోస్టు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించుటకు బల్దియా ద్వారా డస్ట్‌బిన్‌లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా తడిచెత్తను కంపోస్టు ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా అమలు చేసి పర్యావరణానికి, సమాజానికి మేలు చేసే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. గృహాల్లో బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను అక్కడే ఎరువుగా మార్చుకునే పద్ధతిపై వప్రా కంపోస్టింగ్ కంపెనీ ప్రతినిధులు రూపొందించిన యంత్రం ద్వారా మెన్యూర్ (ఎరువు)గా మార్చుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను ఎరువుగా మార్చు క్రమంలో వారు రూపొందించిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయాలజిస్టు మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఆస్కి ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్, ప్రతిభ, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## పోలీసు ఉద్యోగులు ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ చేయకండి

### పోలీసుల కోసం ప్రత్యేక వైద్యశిబిరం

### ప్రారంభించిన సిపి అంబర్ కిశోర్ ఝూ

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించ వద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ సూచించారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు చెందిన పోలీసు సిబ్బంది, హోంగార్డు సిబ్బందితో పాటు వారి కుటుంబు సభ్యులు, విశ్రాంతి పోలీసు ఉద్యోగులు, పోలీసు అమర వీరులు కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి వరంగల్ పోలీసు కమిషనర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హస్పిటల్స్, శరత్ మాక్స్ విజన్ ఐ హస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, పల్మనాలజీ, మెడికల్ గ్యాస్ట్రో, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులక వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది, డాక్టర్ల సూచనల మేరకు బిపి, షుగర్, ఈసీజి, 2డి ఎకో, సిఎఫ్‌టి పలు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ పోలీసు కమిషనర్ సైతం కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన పోలీసు ఇబ్బందిలో ఎలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని పోలీసు కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించున్న పోలీసు సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టకుండా డాక్టర్లు సూచించిన సలహాలు పాటిస్తూ ఆహారపు అలవాట్లు, సమయానికి మందులు తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగా చేయడంతో పాటు దైనందిక ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని సిబ్బంది ఆరోగ్యాలను పరిక్షించాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ వైద్య శిబిరంలో సహకరించిన మెడికల్, మాక్స్ విజన్ హస్పిటల్స్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీసు కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి రవీందర్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు, ఆర్ఐలు, ఇన్స్ పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.



## సీసీఐతో పత్తి కొనుగోలు చేయాలి

### రైతు రక్షణ సమితి నాయకుడు వరికెల కిషన్‌రావు

*నడికూడ,ప్రభాతవార్త:*

సీసీఐ ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అద్యక్షుడు వరికెల కిషన్‌రావు డిమాండ్ చేశారు. సీసిఐ పత్తి రేటు రూ.7521 ఉండగా ప్రైవేటు వ్యక్తులు 6 వేల రూపాయల నుండి రూ.6 వేల 500 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఒక క్వింటాకు ఒక వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. ఒక రైతు సాదారణంగా 10 క్వింటాల పత్తి అమ్మితే పది వేల రూపాలు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఇబ్బందులు పడుతూ రైతులు పండించిన పత్తి పంట చేతికి వచ్చినా అమ్మకానికి సీసీఐ కేంద్రాలు తెరవకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ రేటుకు అమ్మి నష్టపోతున్నారని అన్నారు. స్వామినాథ్ కమిషన్ సిఫారస్ మేరకు పత్తికి 12 వేల ధర ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా పత్తి రైతులకు బోనస్ ఇవ్వాలని అలాగే పత్తికి 18 శాతం వరకు తేమ ఉన్నా కొనుగోలు చేయాలని ఆయన కోరారు.



## బయ్యారం మండల అభివృద్ధికి నిధులు మంజూరి చేయాలి

*బయ్యారం,అక్టోబర్19,ప్రభాతవార్త:*

బయ్యారం మండల అభివృద్ధికి నిధులు మంజూరి చేయాలని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి కోరారు. శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను హైద్రాబాద్‌లో కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆయాశాఖల రాష్ట్ర ఉన్నతాధికారులను కలసి అభివృద్ధి పనుల ప్రపోజల్స్, ఎస్టిమెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని కోయగూడెం నుండి కాచినపల్లి వెళ్లే రోడ్డులో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం, సుదరేవు నుండి మామిడిగూడెం మద్య బిటి రహదారి, హై లెవల్ బ్రిడ్జి, అల్లిగూడెం నుండి బోటితండా రోడ్డుపైన మూడు హైలెవల్ బ్రిడ్జిలు, గౌరారం నుండి ముత్యాలమ్మగూడెం వరకు డబుల్‌రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎస్టిమెట్స్ ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట వడ్లమూడి దుర్గాప్రసాద్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

### మేయర్ గుండు సుధారాణి

### ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో పలు పథకాల కింద కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రికల్, సివిల్, వెహికల్ విభాగాలకు చెందిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ పథకాల కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇందుకోసం ఓ ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఈఈలు, మహేందర్, సంతోష్‌బాబు, డిఇలు రంగారావు, ఆజ్మీరా శ్రీకాంత్, సారంగం శివానంద్, కృష్ణమూర్తి, ఏఈలు పాల్గొన్నారు.



# జిన్నింగ్ మిల్‌ను సందర్శించిన కలెక్టర్

**- పత్తికొనుగోలు సజావుగా జరగాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* లింగాలఘణపురం మండలం నెల్లుట్లలోని శ్రీరామలింగ జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం సందర్శించి అక్కడ జరుగుతున్న పత్తికొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తిరైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలన్నారు. పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను తీసుకుంటున్న జాగ్రత్త చర్యలగురించి సీసీఐ మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పత్తిమిల్లులో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పనితీరును పరిశీలించుకోవాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా అధికారులు తగుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగ్ మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులు తమ ఆధార్‌నెంబర్‌ను ఎన్‌రోల్ చేసుకొని పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు. రూ.7,521గా ప్రభుత్వం గిట్టుబాటుధరను ప్రకటించిందని, బ్యాంకు ఖాతాను ఆధార్‌నెంబర్‌తో లింక్ చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణి కమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పత్తి తేమ, నిబంధనలపైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి



*పాలకుర్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త :* పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకలతండాకు చెందిన లకావత్ శ్రీనివాస్ తన భార్య రాధిక కాపురానికి రావడం లేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రాధిక బంధువులు పోలీస్‌స్టేషన్ ఆవరణలో తనపై దాడిచేసినా పోలీసులు నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తూ శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. కాగా, శుక్రవారం సాయంత్రం శ్రీను ఆత్మహత్యాయత్నంపట్ల పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముందు అతని బంధువులు, గిరిజన నేతలు న్యాయంచేయాలని ధర్నాకు దిగారు. దీంతో డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటినర్సయ్య సంఘటన స్థలానికి చేరుకని వారితో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో భార్య రాధిక బంధువులైన టీఎస్‌కె తండాకు చెందిన గుగులోతు హుస్సేన్, మంగ్లి, నర్సింగాపురం తండాకు చెందిన భూక్య మహేష్,వినోద్, చిక్లి లపై పోలీసులు కేసునమోదు చేశారు.

**- శ్రీను మృతితో పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన..:**

శ్రీనివాస్ చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందడంతో గిరిజన సంఘ నేతలు, కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతోపోలీస్‌స్టేషన్ ఎదురుగా పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆందోళన కారులు పోలీస్‌స్టేషన్‌లోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఎస్ఐ, సీఐలను సస్పెండ్‌చేసి ఎస్‌పికి ఫోన్‌చేసిన పార్టీ నాయకులకు శిక్షపడేలా చర్యలు చేపట్టాలని ధర్నా చేశారు. దీంతో పోలీసులు, బంధువులకు తండావాసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. సంఘటన స్థలానికి డీసీపీ రాజమహేంద్రనాయక్ చేరుకుని బాధిత కుటుంబ సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా రోడ్డుపైనే చితి పేర్చేందుకు బంధువులు ఏర్పాట్లు చేయడంతో రహదారిపై భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి. ఎట్టకేలకు ఎంజీఎం నుంచి శ్రీనివాస్ మృతదేహాన్ని అతడి స్వగ్రామమైన మేకలతండాకు పోలీసుబందోబస్తు మధ్య తరలించి మృతదేహానికి దహనసంస్కారాలు పూర్తిచేయించారు.

**- మార్చురీని సందర్శించిన ఎమ్మెల్యే..:**

కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శ్రీనివాస్ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి గల కారకులు ఎవరైనే విషయాలు తెలియాల్సి ఉందని, కారకులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ సీపీకి ఫోన్‌ద్వారా సంఘటన తీరుపై కోరినట్లు తెలిపారు.



# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి అన్నారు. పెండింగ్‌లో ఉన్న 7524వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు జనగామ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ హృతిక్‌సాయి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్సమెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయని కారణంగా వేలకోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాలపట్ల శాపంగా మారిందన్నారు. విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్‌చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరిని కలుపుకుని పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దేవునిపల్లి నితీష్, గణేష్, మండల కన్వీనర్ మహేందర్, ఉమర్, దుర్గాప్రసాద్, సాగర్, ప్రేమ్ పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన రాజేశ్వరి

*బచ్చన్నపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



మంత్రి సీతక్కను వికలాంగుల హక్కులజాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ మండల అధ్యక్షురాలు రాజేశ్వరి కలిసి వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ పథకాలలో ఐదుశాతం రిజర్వేషన్లు వికలాంగులకు కేటాయించాలని, పెంచిన వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన విధంగా వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకోసం ప్రత్యేకనోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం

*రఘునాథపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వ్యవసాయ రంగంతోపాటు అన్నిరంగాల్లో దూసుకుపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుపక్షపాతి ప్రభుత్వమన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మద్దతు ధరలు కల్పించాలని,రైతుకు లబ్ది చేకూర్చాలనే ఆలోచనతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడంతోపాటు రూ.500 బోనస్ ప్రకటించడంతో ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్ర సివిల్‌సప్లయ్ కార్పోరేషన్ వారు రైతులనుంచి ధాన్యం కొనుగోలుకు 25వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో పండించిన ప్రతీ గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 23లక్షల మందిరైతులకు 18వేల కోట్ల పంట రుణమాఫీ జరిగిందని, రానున్న రోజుల్లో మరో 18లక్షలమంది రైతులకు 13కోట్ల రూపాయల పంట రుణమాఫీ జరగబోతుందన్నారు. ఏదైనా చిన్నచిన్న పొరపాట్ల వల్ల రైతు రుణమాఫీ జరగని రైతులకు దీపావళి లోపు పంట రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గానికి 3500ఇండ్లు రాబోతున్నాయని, ప్రభుత్వ జీవో రాగానే లబ్దిదారులకు అందచేస్తామన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరికి సహకారం అవసరమని, అవసరమైన రాజకీయాలు గ్రూపు తగాదాలతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకవచ్చే విధంగా ఎవరూ వ్యవహరించవద్దని, కష్టపడిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే సూచించారు. కొత్త పాత అనే తేడా లేకుండా నాయకత్వం కోసం పోటీపడకుండా ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధికోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. రఘునాథపల్లి నుంచి కంచనపల్లి వరకు డబుల్‌రోడ్డు చేయాలని ఆర్ అండ్ బి కి ఒక ప్రతిపాదన అందించడం జరిగిందన్నారు. అది త్వరలోనే మంజూరు కాబోతుందన్నారు. ప్రైమరీ హెల్త్‌సెంటర్ మంజూరు కాబోతుందని, అదేవిధంగా కంచనపల్లితోపాటు చుట్టుపక్కల గ్రామాలను సైతం అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలోపాక్స్ ఛైర్మన్ చీమలపాటి రవీందర్, వ్యవసాయ అధికారి గంగిడి నర్సిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు మారజోడు రాంబాబు, లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, బొల్లం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట విలీనం మాకొద్దు

**-ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన మాదన్నపేట అఖిలపక్ష కమిటీ నాయకులు**



*నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయొద్దని కోరుతూ మాదన్నపేట అఖిలపక్ష కమిటీ నాయకులు మరియు గ్రామస్తులు అందరితో కలిసి శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. గ్రామీణ వాతావరణాన్ని దెబ్బతీసి, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కూలీల ఉపాధిని దెబ్బతీసే విలీన ప్రక్రియను వెంటనే విరమించేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో ప్రజలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇది చాలదన్నట్లు మరింత పన్నుల భారం మోపేందుకు తీసుకున్న ఈ విలీన ప్రక్రియ వెంటనే రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరితో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. శనివారం మాదన్నపేట గ్రామంలో అన్ని పార్టీల నాయకులు కూర్చొని అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ విలీన ప్రక్రియ రద్దుయేంతవరకు ఆందోళనలు ఉద్యమాలు ఉధృతం చేయాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య దేశిని సుదర్శన్, మొలుగూరి చంద్రమౌళి, అఖిలపక్ష కమిటీ నాయకులు దండు రవి, కేశెట్టి సదానందం, కొత్తకొండ రాజమౌళి, పెసరు సామ్రాజ్యం, పోటబోయిన నూతన్ కుమార్, గంధం రాజు గౌడ్, తడిగొప్పుల మల్లేష్, అంబటి సత్యనారాయణ రాజు దండు రమేష్, గిరబోయిన రాజేందర్, ఎండి అజీమ్ పాషా, పుట్ట విక్రం, దుడెల శ్రీనివాస్, సొంచు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## జిల్లా స్థాయి కళా ఉత్సవాల పోటీల్లో మదర్స్ ల్యాండ్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



జిల్లా స్థాయి కళా(2024-25) ఉత్సవాల పోటీల్లో మదర్స్ ల్యాండ్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. శుక్రవారం వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ఆరు అంశాలలో భాగంగా పట్టణానికి చెందిన మదర్స్ ల్యాండ్ హైస్కూల్ ఏ.నమిత గ్రూప్ మరియు శ్రీనిత, విజ్ఞత, చరణ్, సాయితేజ, యశ్వంత్, పల్లవి, శ్రీహర్షిణి, సాత్విక్, శశాంక్, విద్యార్థులు నాటక ప్రదర్శనలు రెండో స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మదర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్ మరియు మదర్స్ ల్యాండ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పాశికంటి నవిత తెలియజేశారు. జిల్లా స్థాయి రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ మరియు జిసిడిఓ ఫ్లోరెన్స్ మేడం ఇతర స్థాయి అధికారులు విద్యార్థినిలను ప్రశంసా పత్రంతో అభినందించారు. అలాగే వీరికి శిక్షణ ఇచ్చిన జానీ మాస్టర్, కిరణ్‌లను పాఠశాల చైర్మన్ పాశికంటి రమేష్, ప్రిన్సిపల్ పాశికంటి నవిత మరియు ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

## డిగ్రీ మొదటి మూడవ సెమిస్టర్ పరీక్షల ఫీజు చివరి తేదీ అక్టోబర్ 26

*నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి) నర్సంపేటలో నిర్వహించనున్న డిగ్రీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ పరీక్షల ఫీజు ఎలంటి అపరాధరుసుము లేకుండా అక్టోబర్ 26లోపు చెల్లించాలని కళాశా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు పరీక్ష నియంత్రణ అధికారి ఎస్.కమాలకర్ సంయుక్తంగా తెలియజేశారు. ఇతర వివరాలకు అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డా.రాజీరు మరియు డా.భద్రులను సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

పశుసంపదను పెంపొందించుకోవాలని జేడీ బాలకృష్ణ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టాకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో పవువులకు వ్యాదుల భారిన పడకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి శ్యామల, ఎంఎ గఫర్, బీఎల్‌వో కుమార్, రైతులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

*నల్లబెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



ఇటీవల 2024 డీఎస్సీ ద్వారా నల్లబెల్లి మండలంలో నూతన ఉపాధ్యాయులుగా కొండాపూర్, రుద్రగూడెం ఉన్నత పాఠశాలలో నియమింపబడిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వము నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్ అందజేశారు. మండలంలో 15 మంది నూతన ఉపాధ్యాయులు నియామకం కాగా 15మంది పిఆర్‌టియు సభ్యత్వం స్వీకరించారు. కొండాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉడుత రాజేందర్ మాట్లాడుతూ మండలంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తూ మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు ఆన్లైన్ విధానంలో కౌన్సిలింగ్, అప్రెంటిస్ విధానాన్ని రద్దు పరచడం, 010 పద్దు ద్వారా వేతనాలు, మహిళా ఉపాధ్యాయులకు 5 రోజుల ప్రత్యేక సెలవులు, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు ఇప్పించిన సంఘం పిఆర్‌టియు అని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పిఆర్‌టియు సంఘంలో చేరి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించుటకు పిఆర్‌టియు సంఘాన్ని బలపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలోన జిల్లా సహాధ్యక్షులు అన్న మహేందర్, రాష్ట్ర సహాధ్యక్షులు జి.చంద్రశేఖర్, సిహెచ్ తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వెంకటరామనర్సయ్య, ఎల్ ఈశ్వర్, జే.రామస్వామి, జిల్లా సహాధ్యక్షులు కే.నాగరాజు, మండల స్టేట్ అధ్యక్షులు బి.కృష్ణ, మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సిహెచ్ రాజేందర్, కే.రామ్మూర్తి, శనిగరం శ్రీనివాస్, యాదగిరి, నూతన ఉపాధ్యయులు మనోజరెడ్డి, ఓ. అనిత, ప్రవీణ్, గాదం సునీల్ సభ్యత్వం పొందారు.

## అనుమానస్పద స్థితిలో తల్లి కొడుకు మృతి

*ఖానాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*





అనుమానస్పద స్థితిలో తల్లి కొడుకు మృతి చెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన గిరిగాని వినోద(45), గిరిగాని విక్రమ్(20) వీరు సాయంత్రం వర్షం కురిసిన అనంతరం విక్రమ్ బయట చనిపోయి ఉండగా వినోద ఇంటిలో చనిపోయి ఉన్నట్లు పోలీసుల చుట్టుపక్కల వాళ్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ సాయిరమణ, ఎస్ఐ రఘుపతిలు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలను పోస్టుమార్టం అనంతరం తెలియజేస్తామని తెలిపారు. చుట్టు పక్కల వారు పిడిగుపాటుతోనే మరణించారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా మృతులు దసరా పండుగ సమయంలోనే బుదరావుపేట గ్రామానికి వచ్చినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి అండగా స్నేహితుల అండ

*నెక్కొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా దశదిన కర్మకు హాజరైన 2008-2009 బ్యాచ్ 10వ తరగతి మిత్రులు 55వేల రూపాయలను మృతుడి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి, సూత్రపు శ్రీవేణి పేరు మీద ఎస్‌బిఐ నెక్కొండ బ్యాంక్‌లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి


*దుగ్గొండి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*




గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్నభోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తారన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాశం కోమల, ఉపాధ్యాయులు పర్వీన్, ఫాతిమ, వాణి, ఉమారాణి, అనంతరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రఘుపతి, కుమార్, పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళీదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అనంతరం తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు మన్నెం బాబు, నరేందర్, ఊర్మిళ, ఇంద్రసేనారెడ్డి, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

*చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త*





చెన్నారావుపేట మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు నూతన మండల కమిటిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గొడిశాల వికాస్‌గౌడ (కాల్‌నాయక్‌తండా) ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గద్ద ప్రమీళ (శంకరంతండా), ప్రధాన కార్యదర్శిగా బాదావత్ నిట్టు(పత్తినాయక్‌తండా), కోశాధికారిగా కత్తెరపల్లి రాజు(పాపయ్యపేట) అలాగే గౌరవ అధ్యక్షులుగా తిప్పని చేరాలు(అక్కల్‌చెడ)లు ఉన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మున్సిపాలిటీ పరిధిలోని 9 మరియు 10వ వార్డులుగా టీయుఎఫ్ఐడిసి నిధులతో ఫేస్‌పై కింద సుమారు 20060 లక్షల వ్యయంతో వలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా మహబూబ్‌పల్లిలో 80 లక్షలతో సిసి రోడ్డు మరియు బీటీ రోడ్డు వైన్డింగ్ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం గండ్రపల్లిలపో 40 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటితో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. కాంట్రాక్టర్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, చల్లూరి మధు, గురిజాల రవి, ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాపాక దేవాలయాన్ని టూరిజం హబ్‌గా ఏర్పాటు

**-రాష్ట్ర టూరిజం సిఈ వెంకటరమణ**

*చిట్యాల, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*



మండలంలోని నైన్‌పాక గ్రామంలో ఉన్న శ్రీ సర్వతోభద్ర నాపాక దేవాలయాన్ని టూరిజం అబ్‌గా ఏర్పాటు చేస్తామని అష్ట టూరిజం సిఈ వెంకటరమణ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు అన్నారు. ఈ మేరకు నాపాక దేవాలయాన్ని రాష్ట్ర టూరిజం సిఈ వెంకటరమణ, జిఎం ఉపేందర్ రెడ్డి, డిఈ ధనరాజ్, కన్సల్టెంట్ కిషోర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ చేపల అధికారులతో పాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ,ఆలయ అర్చకులు ప్రభాకర్ చారి పూర్ణకుంభంతోప స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల ఔన్నోధ్యాన్ని ప్రతిబింబించేలా, విభిన్న ఆకారంలో ఉన్న నాపాక దేవాలయాన్ని తిలకించి ముగ్ధులయ్యారు. ఏకశిలపై ఉన్న నాలుగు రకాల దేవతామూర్తులను చూసి, అక్కయ్యారు. నా పాక దేవాలయ ప్రాచీస్యాన్ని దేశ నలుమూలల చాటేలా టూరిజం అబ్‌గా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ హేమ, ఎంపీడీవో రామకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెస్క్యూ సిబ్బందిని అభినందించిన ఏరియా జిఎం

*భూపాలపల్లి, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*

ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను జరిగిన జోనల్ మైండ్స్ రెసిపీ కాంపిటీషన్ గోదావరిఖని ఎంఆర్ఎఫ్ ఆర్జీ టూ ల నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో మొత్తం ఆరు జట్టులు పాల్గొనగా భూపాలపల్లి రెస్క్యూటివ్ మరియు రికవరీ రెండో స్థానం పొందారు. ఈ కాంపిటీషన్లో కెప్టెన్గ వ్యవహరించిన కే పూర్ణచందర్, అసిస్టెంట్, మేనేజర్ కేడికే వన్ ఇంక్లైన్ గారిని సెకండ్ బెస్ట్ కెప్టెన్గా ఎంపిక చేశారు. ఈ పోటీలలో జట్టులో ఎన్ బ్రాండ్ ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మి నారాయణ శ్రీకాంత్ మురళి వైస్ కెప్టెన్ ప్రేమ్చంద్ పాల్గొన్నారు. మంచి నేర్పు ప్రదర్శించిన రెస్క్యూసిబ్బందిని మరియు రెస్క్యూ ఇంచార్జ్ రవీందర్‌ను ఏరియా జిఎం హబీ హుస్సేన్ అభినందించారు. అలాగే ఆలిండియా మైండ్ రెస్క్యూకాంపిటీషన్ పోటీలలో సింగరేణి విజయ పథకాన్ని రెపరెపలాడేలా కృషి చేయాలని రెస్క్యూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ప్రతినిధి కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.



## తాళాలు పగలు కొట్టి డబల్ బెడ్ రూమ్‌లోకి వెళ్లిన లబ్ధిదారులు

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు భాస్కర్ గడ్డలో నిర్మించిన 416 డబల్ బెడ్రూంలు గత ప్రభుత్వం లబ్దిదారులను ఎంపిక చేసి బ్లాక్ నెంబరన మరియు ఇంటి నెంబర్లను ఇచ్చినప్పటికి లబ్దిదారులకు ఇప్పటివరకు ఇంటి తాళాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని చేసేది ఏమీలేక లబ్దిదారులు తమకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్‌లో తాళా పగలగొట్టి తమ ఇళ్లలోకి వెళ్లారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్హులుగా తమను ఎంపిక చేశారని ఆ సమయంలోనే ఎన్నికల కోడ్ రావడం మారిపోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం అర్హులైన తమకు ఇప్పటివరకు కూడా పిల్లను కేటాయించకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు జిల్లా కలెక్టరన స్థానిక శాసనసభ్యులు కలిసి విన్నవించిన పరిష్కారానికి కృషి చేస్తామని చెబుతున్నారే కానీ పరిష్కరించడం లేదంటూ స్పష్టం చేశారు. ఇక తాము ఆ ఇల్లును వదిలి ఎక్కడికి వెళ్ళమని అధికారులే వచ్చి పట్టాలు ఇవ్వాలని కోరారు.

## సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలి : సిఐటీయు

*భూపాలపల్లి, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*



సింగరేణిలో ఎన్నికల ముందు అన్ని యూనియన్లు మరియు అన్ని పార్టీల సొంత ఇంటి పథకం అమలు చేయడానికి తమ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన విషయాన్ని సింగరేణి కాలరీస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెబి సిసిఐ సభ్యులు నరసింహారావు కేటికే ఎనిమిదో ఇంక్లైన్ ద్వారా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిల క్వార్టర్స్ లేని కార్మికులకు 250 గజాల చొప్పున భూమిని కేటాయించాలని దానితోపాటు కోల్ ఇండియాలో అమలవుతున్న 30 లక్షల వడ్డీలేని రుణం మంజూరు ద్వారా కార్మికుడు సొంత ఇల్లు నిర్మాణానికి వెసులుబాటు ఆవుతుందని తెలియజేశారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యాలు పూనుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భూపాలపల్లిలో క్వార్టర్స్ 10 సంవత్సరాలుగా కౌన్సిలింగ్ నిర్వహించకపోవడానికి ఆయన ఈవిధంగా తప్పు పట్టారు. ఇప్పుడైనా ఖాళీగా ఉన్న కోటర్లన్నిటిని కౌన్సిలింగ్ ద్వారా అలాట్మెంట్ చేయాలని పైరవీలకు అవకాశం లేకుండా కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కమిటీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం హబ్‌గా భూపాలపల్లి నియోజకవర్గం

**-పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి రూ. 10 కోట్లు**

**-అధికారులతో కలిసి పాండవుల గుట్టలను, కొడవటంచ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

*రేగొండ, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని పాండవుల గుట్టలను, శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టూరిజం శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు గురించి టూరిజం శాఖ అధికారులకు వివరించారు. పాండవుల



గుట్ట చరిత్రను టూరిజం శాఖ అధికారులకు వివరించారు. ముఖ్యమంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతాన్ని సందర్శించారని అన్నారు ఈ ప్రాంత అభివృద్ధికి పది కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరగా టూరిజం శాఖ నుండి ఇప్పటికే 6 కోట్ల 50 లక్షలు ఈ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి మంజూరు చేయించానని అన్నారు. మిగతా మూడు కోట్ల 50 లక్షలు త్వరలోనే మంజూరు చేస్తానని అన్నారు. పాండవుల గుట్టపైకి రైలింగ్ తో పాటు మెట్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పర్యటకులకు సేద తీరేందుకు హోటల్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యటకుల కోసం పార్కును ఏర్పాటు చేస్తామని అన్నారు. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టను అభివృద్ధి చేస్తామని అన్నారు. శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి 12 కోట్లు మంజూరు చేయించారని అన్నారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం చిల్డ్రన్ పార్క్‌తో పాటు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట రాష్ట్ర టూరిజం సిఈ వెంకటరమణ, జిఎం ఉపేందర్ రెడ్డి, డిఈ ధనరాజ్, కన్సల్టెంట్ కిషోర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, తాహసిల్దారన శ్వేతారావు, ఇన్చార్జి ఎంపీడీవో రాంప్రసాద్, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి, పట్టెం శంకర్ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి ఈవో మహేష్, పంచాయతీ కార్యదర్శులు మమత, అమూల్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకై కిరాణా వర్తక సంఘం లక్ష 116 రూపాయల వితరణ

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19,(ప్రభాతవార్త*

రోజురోజుకు పెరుగుతున్న నేరాల నియంత్రణ ఏర్పాటుకై భూపాలపల్లి పట్టణంలో కిరాణా వర్తక సంఘం సీసీ కెమెరాలు ఏర్పాటుకై ఒక లక్ష 116 రూపాయలు వారి వర్తక సంఘం తరుపున ఏర్పాటు చేసుకున్న ఛాంబరన ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రామ్చంధర్‌కు అప్పగించారు అలాగే మిగిలిన వారు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకై ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ డ్యూటీ మీట్‌లో అంజయ్యకు గోల్డ్‌మెడల్

*మహబూబాబాద్,అక్టోబర్19,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమిలో ఈ నెల 16 నుండి 19వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఫస్ట్ పోలీస్ డ్యూటీ మీట్‌లో భద్రాద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బిడి టీమ్‌లో పనిచేస్తున్న కె.అంజయ్య గోల్డ్‌మెడల్ సాదించాడు. ఈ మేరకు శనివారం సిఐడి చీఫ్ శిఖాగోయల్, పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాషబిస్త్ అండ్ అడిషనల్ డిజి స్వాతి లక్రా చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకున్నాడు. విఐపిలు, విఐపిలు ఒక ప్రదేశానికి వచ్చినప్పుడు వారు ఉండే రూమ్‌ను ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేకుండా చూసుకునే విదానంలో తెలంగాణ రాష్ట్రం నుండి 7జోన్లు, 5కమిషనరేట్‌లు పాల్గొన్నాయి. ఇందులో మహబూ బాబాద్ జిల్లాకు చెందిన అంజయ్యకు గోల్డ్‌మెడల్ రావడం సంతోషకరమని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, డిఎస్పిలు అభినందనలు తెలిపారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-డాక్టర్ రవి**

*మరిపెడ,అక్టోబర్19,ప్రభాతవార్త:*



మనం నివసించే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాదులకు దూరంగా ఉండవచ్చని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గిరిపురం గ్రామంలో జరుగుతన్న సమగ్ర వ్యాది నిరోదక కార్యక్రమాన్ని సందర్శించారు. వాక్సిన్ కారియర్, వ్యాక్సిన్ కండిషన్ పరిశీలించారు. అదేవిధంగా వ్యాక్సిన్ డ్యూలిస్ట్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుండి 16సంవత్సరాల వరకు పిల్లలకు, ప్రతి గర్భిణి స్త్రీలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రతి శనివారం వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మికుమారి, ఏఎన్‌ఎంలు నర్సుబాయి, నాగమణి, ఆశ, ఆరోగ్య కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత అయ్యప్పధర్మ ప్రచార సభను విజయవంతం చేయాలి

*బయ్యారం,అక్టోబర్19,ప్రభాతవార్త:*



అఖిలభారత అయ్యప్పధర్మ ప్రచార సభ ఈ నెల 27న బయ్యారంలోని కోదండ రామచంద్రస్వామి ఆలయం ఫంక్షన్‌హాల్లో నిర్వహించనున్నందున అన్ని జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.వి పుల్లంరాజు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రామంచంద్రస్వామి ఆలయంలో జిల్లా అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 27న జరిగే జోనల్ కార్యవర్గ సమావేశం, అన్ని జిల్లాల పిఆర్వోల సమావేశం, వాలంటరీ కమాండెంట్‌ల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి బండికట్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి వస్తున్న కమిటీ సభ్యులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ సమావేశ నిర్వహణకు జిల్లా కమిటీ సభ్యులందరూ చేయూతనివ్వాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో రాముచౌదరి, కత్తి కోటేష్, రాజేష్, పెద్దినేని వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, వీరస్వామి, మధు, రమేష్‌రెడ్డి, హరీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజెఎ జిల్లా ఉపాధ్యక్షులుగా శాంతికుమార్ ఏకగ్రీవం

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టిడబ్ల్యూజెఎ) జిల్లా ఉపాధ్యక్షులుగా మండల పరిధి తిర్లాపురం గ్రామానికి చెందిన మాళోత్ శాంతికుమార్‌ను ఏకగ్రీవంగా నియమిస్తు శనివారం రాష్ట్రుపాధ్యక్షులు లావూడ్య రామునాయక్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. గత కొంతకాలంగా జర్నలిస్టు వృతిలో కొనసాగుతు ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరింత పోరాటాలలో క్రీయాశీలకంగా పాల్గొంటు చేసిన కృషి సేవలకు గుర్తింపుగా నియమించడం జరిగిందని పెర్కొన్నారు. ఎన్నికకు కృషి చేసిన జిల్లా అద్యక్షులు తేజావత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర అద్యక్ష,, ప్రధానకార్యదర్శులు బాణోత్ వెంకన్న నాయక్, బాణోత్ భగవాన్‌నాయక్, కోశాధికారి తేజావత్ భీముడునాయక్, జిల్లా, రాష్ట్రనాయకులకు నూతనంగా ఎన్నికైన శాంతికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## దళితులకు ఇచ్చిన భూములకు క్రాప్‌లోన్ ఇవ్వాలని

**-ఎంపిని కలసిన జంగిలిగొండ గ్రామస్థులు**

*మహబూబాబాద్,అక్టోబర్19,ప్రభాతవార్త:*



గత ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమికి క్రాప్‌లోన్స్ ఇవ్వాలని సంబందిత దళితులు టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు సమక్షంలో దళితులు శనివారం మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్‌ను కలసి సమస్యను వివరించగా వారు స్పందించి వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా తక్షణమే క్రాప్‌లోన్స్ ఇవ్వాలని తెలిపారు. ప్రేమ్‌చంద్‌వ్యాస్, చందు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గురిమెల్ల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

*బయ్యారం,అక్టోబర్19,ప్రభాతవార్త:*



తెలుగు సమితి ఆఫ్ నెబ్రస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సమితి వారి ఆధ్వర్యంలో మండలంలోని గురిమెల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు శనివారం ఏకరూప టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎన్.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు విద్యార్థులను ప్రొత్సహించేందుకు ఏకరూప టీషర్ట్సును అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేకల కృష్ణయ్య, ఉపాద్యాయులు బి.సక్రు, రాంజి, ఎం.డి గౌస్, పంచాయతీ సెక్రటరీ రవి, తల్లిదండ్రులు భద్రయ్య, నాగరాజు, గోపి, రామన్న, జీవన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో రుణాలు మాఫి చేయాలి

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*
రైతులు తీసుకున్న బ్యాంకురుణాలు 2లక్షలలోపు వెంటనే పూర్తిస్థాయిలో మాఫి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మంగపతిరావుభవన్‌లో ఇమ్మడి గోవిందు అద్యక్షతన ఏర్పాటు చేసిన మండలకమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండులక్షల రూపాయలు రుణాలు పూర్తిస్థాయిలో మాఫి కాకపోవడంతో రైతులు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తు మానసిక ఆందోళనలు చెందుతున్నారన్నారు. 25న స్థానిక వర్తకసంఘ భవన్‌లో జరిగే సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, కందునూరి ఈశ్వరలింగం, వీరస్వామి, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, తాళ్ళపల్లిరమా, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కై ధరఖాస్తుల స్వీకరణ

*మహబూబాబాద్,అక్టోబర్19,ప్రభాతవార్త:*
2024-25 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న షెడ్యుల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి.నర్మద శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్ పథకానికి డిసెంబర్ 31చివరి తేది అని పెర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణీ

*మరిపెడ,అక్టోబర్19,ప్రభాతవార్త:*



మున్సిపాలిటి కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురంలో శనివారం ఒకటి, రెండు, మూడవ తరగతి విద్యార్థులకు సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు గుగులోతు అర్జున్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు అందజేయడం అభినందనీయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సేవ చేసే వారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతరాంపురం వాస్తవ్యులు షేక్.అఫ్జల్, షేక్ తాజుద్దిన్, గంగయ్య, డాక్టర్ ముత్యం, రాకేష్, లింగయ్య, రవి, యాకుబ్‌పాషా, సర్వర్, శ్రీను, మల్సూర్, వెంకటేష్, ఉపాద్యాయ బృందం మంగిలాల్, మహేష్‌గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత, ఆదిలక్ష్మి, సారిక, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతకార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*
లక్షలాది మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా గీతవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, గీతకార్మికుల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు దోసరి శ్రీరాములు అన్నారు. గీతపనివారల సంఘం 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా శనివారం మండల కేంద్రంలో తోడేటి కొమరయ్య అద్యక్షతన జరిగిన సంఘం జెండాఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని సంఘం నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఎండలో ఎండుతు, వానలో తడుస్తు అడవిలో చెట్లు గీసే గీతకార్మికుల బ్రతులు గాలిలో దీపంలాంటిదని అన్నారు. గీతకార్మికుల పరిస్థితులను చూసి బొమ్మగాని ధర్మభిక్షం కృషితో గీతకార్మికుల సంఘంను 1955లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 67సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రలో ఎన్నో ఆటుపోటులు ఎదుర్కోంటుందని, ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి మరణించిన వ్యక్తికి 1500రూ.లు, వికలాంగులకు 1000రూ,లు ధర్మభిక్షం విజ్ఞప్తి మేరకు రాష్ట్రఎక్సైజ్ శాఖ ప్రకటించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రైతాంగం సాయుధపోరాట స్ఫూర్తితో దున్నేవాడిదే భూమి, గీసేవాడిది చెట్టు అంటూ నినాదం ఊపందుకుందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అద్యక్షులు దొంతురామూర్తి, ఉపాద్యక్షులు తండసతీష్, సహాయకార్యదర్శి గడ్డంబాబుగౌడ్, బండారి రమేష్, బంధం నాగేశ్వరావు, తండా సందీప్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, తోడేటి నాగరాజు, బోడపట్ల చింతయ్య, కత్తివీరన్న, కత్తిసంపత్, గన్నెబోయిన కుమార్, తదితరులున్నారు.



## కమిటీలను ప్రజల ఆమోదంతో ఏర్పాటు చేయాలి

చిన్నగూడూరు,అక్టోబర్19,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇందిరమ్మ ఇళ్లపంపిణీలో భాగంగా ఏర్పాటు చేసే కమిటీలను ప్రజల ఆమోదంతో ఏర్పాటు చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు భూక్య చిరంజీవి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు రహస్యంగా తమ పేర్లను మండల అధికారికి పంపించారని ఇలాంటి పరిణామం మంచిదికాదన్నారు. ఎంపిడివో, గ్రామ కార్యదర్శిలు ప్రజలందరికి తెలిసే విధంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలని కోరారు. ఇప్పటికే వేసిన కమిటీలను రద్దుచేసి గ్రామసభ నిర్వహించి ప్రజల సమక్షంలో కమిటీలు ఏర్పాటు చేయాలని తద్వారా అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట బాదావత్ సురేష్, ఇతర నాయకులు ఉన్నారు.

## ఘనంగా గీతపనివారల సంఘం వార్షికోత్సవం

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్19,ప్రభాతవార్త:



మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాన్ని జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తండా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ మొట్టమొదటి చేతివృత్తి సంఘంగా గీతపనివారల సంఘం 1955లో ఏర్పడిందన్నారు. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూ ఎక్కేవాడిదే చెట్టు అనే నినాదంతో ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. చేతి కులవృత్తుల సంక్షేమం కోసం నిరంతరం అలుపెరుగని శ్రామికునిలా ధర్మబిక్షం ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. గీత వృత్తి సంరక్షణ ఉద్యమాల్లో అమరులైన త్యాగధనుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. జెర్రిపోతుల వెంకటేష్, తండా వెంకన్న, దశరథ, మల్లయ్య, వెంకన్న, రమేష్, వెంకటనారాయణ, సందీప్, గురుస్వామి, సాయి, నరహరి, దర్గయ్య, యాదగిరి, హరీష్, అజయ్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈర్యతండాలో అన్నప్రసాదన కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ఈర్యతండాలో గల అంగన్‌వాడి కేంద్రంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి తండా నుండి మహిళలు బాలింతలు, గర్భిణీ స్త్రీలు తరలివచ్చారు. తండాకు చెందిన ధరంసోతు స్వాతి-రవి దంపతుల కుమారుడు మోహన్‌పాల్‌కు అన్నప్రాసదన నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ వారికి పౌష్టికాహారం పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యం వంటి పలు అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పవనకుమారి, ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్త, సుశీల, స్థానికులు మౌనిక, సువర్ణ, పావని, అంజలి, తదితరులు పాల్గొన్నారు.



## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల పక్రీయ జారిచేయాలని వినతి

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:



గార్ల రాంపురం సమీపంలో ప్రవహజున్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుండి టెండర్ల ప్రక్రీయకు ఆదేశాలు జారిచేయాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని పంచాయితీరాజ్ శాఖమంత్రి ధనసరి అనసూయ(సీతక్క), ఈఎన్‌సి పంచాయితీరాజ్ కార్యదర్శి కనకరావు,లను గార్ల సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,లతో కలిసి వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా వారికి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం టెండర్ల పక్రీయను ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రంఅందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గార్ల రాంపురం సమీపంలో ప్రవహిస్తున్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జినిర్మాణానికి 15కోట్లు జీఓ ఉన్నప్పటికి వాటికి సంబంధించిన నిధులు ప్రభుత్వం మంజూరు చేయని కారణంగా టెండర్లు పిలవకుండా జీఓను నిలువుదల చేయడం జరిగిందన్నారు. ఈవిషయమై ప్రభుత్వం స్పందించి వెంటనే సంబందించిన నిధులు మంజూరు చేస్తు టెండర్ల పక్రీయ ప్రారంభించాలని కోరారు. అందుకు మంత్రి అనసూయ(సీతక్క), ఈఎన్‌సి పంచాయితీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తు టెండర్ల సక్రీయను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వస్వామి హనుమంత సేవా

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:



కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా గార్ల మర్రిగూడెం సమీపంలో స్వయంభూగా వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపంలోని శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, రామాయణం అచ్యుతాచార్యులు శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి కపీశ్వర వాహనంపై హనుమంత సేవా వైభవంగా జరిపించారు. శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో అర్చకులు స్వామివారిని, అమ్మవారలను పూలమాలలతో అలంకరించి ఉదయం నిత్యహవన, బలిహరణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమములు జరిపించారు. అర్చకుల వేదమంత్రాలు, సన్నాయిమేళతాళాల నడుమ స్వామివారిని, శ్రీదేవి, భూదేవి అమ్మవారలకు పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కపీశ్వర వాహనంపై ప్రతిష్టించారు. రాత్రి గం.8.05లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారిని ఆలయ ఆవరణంలో అర్చకులు, భక్తుల జయహో, జయహో, గోవిందా.. గోవిందా..నామస్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. హనుమంతసేవా భక్తులు కనులారా వీక్షించి పునీతులైనారు. ఈకార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, భక్తులు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నెల్లికుదురు,అకోబర్ 19, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల యువత అప్రతంగా ఉండాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వాహణ అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ నేతృత్వంలో కళాశాలలో సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి మాట్లాడుతూ....సోషల్‌మీడియా ఎంత వేగంగా విస్తరిస్తుందో,అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత చిక్కుకుంటుందన్నారు.అపరిచిత వ్యక్తులకు మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని చేరవేయొద్దని,లాటరీ వచ్చిందని,ఏటిఎం కార్డుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఎవ్వరైన లింక్‌లు కానీ,ఫోన్‌లు కానీ చేస్తే వాటిని రద్దుచేయాలికానీ,లింక్‌లను ఓపెన్ చేయొద్దని సూచించారు.మీకు మోసం జరిగిందని తెలిసిన వెంటనే 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు

చిన్నగూడూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని స్థానిక 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో నెల 21న విద్యుత్ వినియోగదారుల సదస్సు లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు టిజిఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్.వి వేణుగోపాలచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లోకల్‌కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీసు పేరు మార్పు తదితర సమస్యలపై చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండల వాసులు వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలి

నెల్లికుదురు,అకోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని పాఠశాల అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్మన్ బొల్లం అనిత అన్నారు.శనివారం పాఠశాలలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్సు కమిటీ సమావేశం పాఠశాల ఎచ్ఎం సోమయ్య అధ్యక్షతన నిర్వహించగా,ఈ సమావేశానికి హాజరై కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలకు కావల్సిన మౌళిక వసతులు,పాఠశాల విద్యార్థుల చదువులో పురోగతి తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు చీకటి జగదీష్ గౌడ్,దొమ్మాటి బాస్కరాచారీ, మల్యాల అశోక్,కొల్లూరి లావణ్య,గుండ బిక్షం,ఉపాధ్యాయులు బుచ్చిరామయ్య,వెంకటేశ్వర్లు,యాదగిరి,రమేష్,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాలకు ఆర్థికసాయం

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పత్తి నరసయ్య శనివారం మృతి చెందగా పలువురు గ్రామస్తులు ఆయన అంత్యక్రియల కొరకు తమ వంతు సాయమందించారు. నరసయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల ఖర్చుల కింద రూ.10 వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, కట్ట విష్ణు, భాస్కర్, దర్గయ్య, రాఘవరెడ్డి, సూర్యనారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా వెంకన్న

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ మండలశాఖ ప్రధాన కార్యదర్శిగా గొడిశాల వెంకన్న నియామకమయ్యారు. కేసముద్రంలో నిర్వహించిన సిపిఎం పార్టీ 6వ మండల మహాసభల సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం 14 మందితో ఈ కమిటీని ఏర్పాటు చేసారు. కమిటీ సభ్యులుగా మర్తినేని పాపారావు, బొబ్బల యాకుబ్‌రెడ్డి, మొడెం వెంక టేశ్వర్లు, జల్లే జయరాజ్, తాడబోయిన శ్రీశైలం, కావటి నరసయ్య, చాగంటి కిషన్, జాటోతు వెంకన్న, నీరుటి జలంధర్, చందా వెంకన్న, అల్లుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతిలను ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రకటించారు.

## పాఠశాల విద్యార్థులకు డైరీల పంపిణి

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని అర్పణపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ డైరీలను పంపిణీ చేసాడు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 70 మంది విద్యార్థులకు రూ.5 వేల విలువైన ఈ పాఠశాల డైరీలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగలిగే అంత్యంత శక్తివంతమైనది విద్య అని, విద్యార్థులు తమ బంగారు భవిత కొరకు కష్టపడి చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, చైర్మన్ హసీనా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని కోరుకొండపల్లి శివారు మేఘ్యతండాకు చెందిన లాకావత్ మౌనిక అనే మహిళ పిడుగుపాటుకు భీతిల్లి మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. మేఘ్యాతండాకు సమీపంలోని పంటచేల్లో మౌనిక కూలీ పనికి వెళ్లగా భారీ వర్షం కురిసిన సమయంలో పిడుగులు కూడా పడ్డాయి. అయితే మౌనిక పని చేస్తున్న సమీపంలోనే పిడుగు పడడంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆమె స్పృహ కోల్పోయిందని, వెంటనే మౌనికను ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలో మృతి చెందిందని తోటి కూలీలు తెలిపారు. సంఘటన స్థలం నెక్కొండ మండల పరిధిలో ఉండడంతో ఈ సంఘటనపై నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## వార్త కథనానికి స్పందన

### -నిర్లక్ష్యంగా రోడ్డుపై అడ్డంగా ఉన్న పెద్దమొట్టు

ప్రభాతవార్త-సుబేదారి:



నిర్లక్ష్యంగా రోడ్డుపై అడ్డంగా ఉన్న పెద్ద మొట్టు అనే శీర్షికతో వచ్చిన వార్త కథనానికి స్పందించిన అధికారులు హన్మకొండ సుబేదారిలో ని ఎక్సైజ్ కాలనీ మెయిన్ రోడ్డుకు సమీపంగా ఉన్న పెద్ద మొట్టును తొలగించారు. దీంతో కాలనీ వాసులు మొట్టును తొలగించడం వల్ల ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలియజేస్తూ అధికారులను అభినందించారు.

## కొంకపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ బహుకరణ

పర్వతగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కొంకపాక ప్రాథమిక పాఠశాలకు కొంకపాక వాస్తవ్యులు పేరాల పద్మావతి సుధాకర్ రావు పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్,బెడ్జి మరియు బాటిల్స్, నోట్‌బుక్స్, చైర్స్ బహుకరణ చేశారు.ఈ సమావేశం నందు పర్వతగిరి ఎంఈఓ గాయప్ లింగారెడ్డి పాల్గొని గ్రామంలోని తల్లిదండులందరూ కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సమావేశము నందు కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాల్గొని విద్యార్థులను ఫోన్నుండి దూరంగా ఉంచాల్సిందిగా కోరారు.అదేవిధంగా గ్రామ మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, పాఠశాల హెడ్ మాస్టర్ కె.వెంకటేశ్వర్లు, మరియు ఉపాధ్యాయ బృందం పి మల్లికార్జున్, కే.రాజ్ కుమార్, జి.అనిత పాల్గొన్నారు.

## ఎన్‌వైకే-మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త- సుబేదారి:

మాదక ద్రవ్యాల దుర్వినియోగంలోని సమాజం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి చర్య, సహకారాన్ని బలోపేతం చేసే కార్యక్రమంని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లాలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆధ్వర్యంలో డీఎస్పీ నార్కొటిక్స్ కే.సైదులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, రవీందర్, డీఎంహెచ్‌వో కే.లలితదేవి, సైక్యాట్రిస్ట్ డా.ప్రహసిత్, ప్రాజెక్ట్ అధికారి డా.అహ్మద్, ఎన్జీవో హెల్పింగ్ హ్యాండ్స్ రాము, కళాశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్‌పీవో డా.వినోద్‌రావు, కార్యక్రమంలో పాల్గొని మొదటగా వివేకనందుని ఫోటోకి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువతకి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్‌తో యువతికి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత విద్యార్థుల జీవితంలో ఎలాంటి అనర్థాలు జరుగుతాయో నార్కోటిక్స్ డీఎస్పీ అధికారి వివరించడం జరిగింది. అదేవిధంగా తమ చుట్టు పక్కల ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1933కి తెల్పాల్సిందిగా యువతని, అధికారులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.






## ఎమ్మెల్సీ ఓటరు నమోదుచేయించుకోవాలి

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో టిఎస్‌యుటిఎఫ్ యూనియన్‌కు చెందిన ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తప్పకుండా చేయించుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ కోరారు. ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఓటరు నమోదుకు షెడ్యూలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నవంబర్ 6 వరకు కొనసాగుతుందని, అదే నెల 23న ముసాయిదా ప్రకటన తర్వాత అభ్యంతరాల సేకరణ జరిపి డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేస్తారన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మెదటి వారంలో జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల యుటిఎఫ్ కార్యకర్తలు తమ భాధ్యతగా ఓటరు నమోదు చేయించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు ఈ ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతున్నదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభల్లో గళం వినిపించి ప్రశ్నించే గొంతుకగా ఉండే వారినే ఎమ్మెల్సీగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కాలువలు తీయించిన కాంగ్రెస్ నాయకుడు

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గూడూరు శివారు వడ్దెరగూడెంలో డ్రైనేజీ నీరు రోడ్డుమీదికి రాకుండా సక్రమంగా వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకుడు కాలువలు తీయించిన సంఘటన శనివారం జరిగింది. వర్షాకాలం వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు కూడా రోడ్డుపైకి చేరి ఇబ్బందికరంగా మారుతున్నదని వడ్డెరిగూడెం వాసులు దృష్టికి తెచ్చిన నేపథ్యంలో గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు సానుకూలంగా స్పందించారు. జెసిబి సాయంతో రోడ్డు పక్కన కాలువ తీయించారు. దీంతో గూడెం వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన పంచాయతి కార్మికుడు పడిగె భధ్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లింగారెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భధ్రయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామ శివారులోని వడ్డెరిగూడెం వాసి సంపంగి ఐలయ్య విద్యుద్ఘాతంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా పిఎసిఎస్ చైర్మన్ పరామర్శించి మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల వారికి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో చల్ల వెంకటరెడ్డి, మందుల సారయ్య, అన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

**-ప్రతి నెల క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి...**

**ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదులో విచారణ పేరుతో కాలయాపన చేయొద్దు....**

**-భూమి కొనుగోలు పథకంలో ఇచ్చిన భూముల్లో బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి...**

**-ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక, నిధులు పక్కదారి పడితే అధికారులకు కఠిన చర్యలు తప్పవు...**

**-రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఎస్సి, ఎస్టీ సమస్యలు తక్షణ పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమవేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలతో కలసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీల సమస్యల సమస్యలపై కోలంకషంగా చర్చించామని తెలిపారు. జిల్లా కల్టెక్టర్, ఎస్పి యువకులున్నారని అన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎస్సీ వారం రోజుల క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. వారం రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించి నివేదిక అందజేయాలని సూచించారు. ఎస్సి, ఎస్టి కేసుల్లో అలసత్వం వహించే అధికారులపై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులను అనుభవించే హక్కు ప్రతి వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమవేశాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహణపై కార్యాచరణ తయారు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్‌కు పంపాలని తాను, కమిషన్ సభ్యులు తప్పక పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొంటామని తెలిపారు. దినోత్సవ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇట్టి కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఎస్సీ, ఎస్టీల హక్కుల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. పౌర హక్కుల దినత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలపై ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా కొన్ని చోట్ల దాడులు జరుగుతున్నాయని సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి అవుతుందని సూచించారు. కమిషన్ అన్ని జిల్లాలో పర్యటించి చట్టంలో అందరూ సమానమేననే విధంగా అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్సిల ఇండ్లు కూల్చారని బాధితులు తెలుపగా నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయిలో సమస్యలు, పరిష్కారం కాకపోతే కమిషన్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోని అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. భూమి సమస్యలుననన మండలాల్లో గ్రామసభలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అట్రీసిటీ కేసుల్లో ఎలాంటి విచారణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ప్రతి నెలా ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, ఎస్సి, ఎస్టీలకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్‌కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఆ ఆవాసాలకు వినియోగించాలని, పక్కదారి పట్టిస్తే అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు అన్ని శాఖల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, మంచినీటి సరఫరా, ఉపాధికల్పన, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు, వ్యవసాయం, భూ కొనుగోలు పథకం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని పేర్కొన్నారు.

-జిల్లాలో ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ తెలిపారు.

పక్కాగా ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారు చేస్తామని అన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సి, ఎస్టీల హక్కులు, చట్టం గురించి వివరించే విధంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు వారం రోజులు ముందుగానే సమాచారం ఇస్తామని తెలిపారు. ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని కానీ ఇక నుండి వర్గాల ప్రజలకు కార్యక్రమాలు నిర్వహణ, చట్టంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే డిస్ట్రిక్ కమిటీ సమావేశపు సమాచారం కమిషన్ చైర్మన్‌కు వారం ముందుగానే అందిస్తామని 17 కేసులు పెండింగ్ ఉన్నాయని వారంలో పరిష్కరించి నివేదిక ఇస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డిడి పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానకి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుసురం నీలాదేవి, రేణికుంట ప్రవీణ్, జిల్లా అటవీశాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రామానుజన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-ఎంపి బలరాంనాయక్‌ను కలసిన వైష్ణవ సంఘం నాయకులు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్19,ప్రభాతవార్త:*

జిల్లాలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘానికి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పేరంబుదూరు



వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం ఎంపి పొరిక బలరాంనాయక్‌ను క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా తమ సామాజిక వర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రిని కలవడానికి సహకరించాలని కోరారు. స్పందించిన ఎంపి తన సిడిఎఫ్ నుండి 15లక్షలు మంజూరి చేస్తానని అలాగే ఇందిరమ్మ గృహాలను కూడా మంజూరి చేస్తానని చెప్పారు. ఎంపిని కలసిన వారిలో బిసి జాతీయ ఉపాధ్యక్షులు మురళీధరస్వామి, పరాన్ కుషన్ అనంతస్వామి, రామానుజం సుదర్శనస్వామి, వెంకటరమణ, శ్రీనివాస్, వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా సివిల్ జడ్జి తిరుపతి**

*మహబూబాబాద్ రూరల్,అక్టోబర్19,ప్రభాతవార్త:*

విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయపరమైన సమస్యలు వస్తే అధైర్యపడకుండా చట్టం కల్పించిన హక్కుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. సమాజంలో చిన్నచిన్న అంశాలకే చాలామంది కోర్టులు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. చిన్నవయసులోనే వివాహం చేసుకుంటే ఆరోగ్య, న్యాయపరమైన సమస్యలు వస్తాయని తద్వారా చాలామంది తమ జీవితాలను నష్టపోతున్నారని అన్నారు. అనంతరం టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఫోక్సో చట్టం గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వాతి, సాదిక్అలీ, రవికిరణ్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, శ్రీను, రియాజ్, సురేందర్, నవీన్ కుమార్, సరవిత, భార్గవి, నాగేశ్వర్‌రావు, సృజన, పూర్ణిమ, రవి, భాగ్య లక్ష్మి, రమేష్, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను ఈ నెల 21వ తేది నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం తెలిపారు. విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలీసుల విధులు, టెక్నాలజీ వినియోగం, రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, కొవొత్తుల ర్యాలీ, సైకిల్ ర్యాలీ, మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఇంటర్ విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అంశంపై డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నాపాత్ర అనే అంశాలపై అలాగే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గిరికి బహుమతులు అందజేస్తామన్నారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో వివిధ కేటగిరిలో మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి



రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో, పోలీసు అమరవీరుల గురించి తెలుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.